

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 258 గురువారం 17 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




## మెటాను ఇక సాధారణ మధ్యవర్తిగా పరిగణించలేం

- మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందే'
- కేంద్రం కీలక ప్రకటన!
- మెటాను ఇక సాధారణ ఇంటర్మీడియరీగా చూడలేమన్న ప్రభుత్వ వర్గాలు
- లీగల్ ఇమ్యూనిటీపై తుది నిర్ణయం న్యాయస్థానాలదేనని వ్యాఖ్యలు



# లక్ష్యాలు చేరకపోతే సమావేశాలెందుకు?



- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో చంద్రబాబు
- 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం
- అన్ని వర్గాలను బలోపేతం చేసేలా రుణాలు అందించాలని బ్యాంకర్లకు చంద్రబాబు సూచన
- రుణాల మంజూరులో కొన్ని బ్యాంకులు వెనుకబడటంపై సీఎం అసంతృప్తి
- రుణాల చెల్లింపులో ఎస్హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 అని ప్రశంస
- పీఎం సూర్యఘర్ పథకానికి పెద్దఎత్తున రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి
- కౌలు రైతులకు రుణసాయం పెంచాలని బ్యాంకులకు దిశానిర్దేశం

**అమరావతి**

రాష్ట్రంలోని అన్ని రంగాలను, వర్గాలను బలోపేతం చేసేలా రుణాల ను అందించాలని, లక్ష్యాలను చేరుకోవడంపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. అమరావతిలో బుధవారం జరిగిన 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఆయన పా ల్గొని, వివిధ అంశాలపై అధికారులకు, బ్యాంకర్లకు కీలక దిశా నిర్దేశం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేనప్పుడు ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రయోజనం ఏముంటుందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రుణాల మొత్తం గతంతో పోలిస్తే పెరిగినప్పటికీ, ఆశించిన స్థాయిలో మంజూరు జరగలేదు. కొన్ని బ్యాంకులు ఇంకా వెనుకబడే ఉన్నాయి. ఈ పరిస్థితి మారాలి" అని అన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యం ఉందని, ఇందుకు బ్యాంకులు పెద్దఎత్తున రుణాలు అందించి సహకరించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు రుణాల చెల్లింపులో - మిగతా3లో




## లింగ సమానత్వ సూచీలో 131వ స్థానంలో భారత్

- 'గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్-2026'ను విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
- 131వ స్థానంలో నిలిచిన భారత్
- వరుసగా 16వసారి తొలి ర్యాంకు దక్కించుకున్న ఐస్‌లాండ్

## గత ప్రభుత్వంలో పెట్టిన దొంగ కేసులన్నీ ఎత్తివేస్తాం

- భారతి రెడ్డిపై పోస్ట్ పెడితే మా కార్యకర్తనే జైలుకు పంపా
- మహిళల వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడాన్ని సహించబోమన్న లోకేశ్
- భారతి రెడ్డిపై పోస్ట్ పెట్టిన టీడీపీ కార్యకర్తను జైలుకు పంపించానని వెల్లడి
- డీఎస్సీపై చర్చకు రావాలంటూ జగన్‌కు సవాల్ విసిరిన లోకేశ్
- కోవూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేశ్

**అమరావతి**

రాజకీయాల్లో మహిళల వ్యక్తిగత ప్రతిష్ఠను కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, ఆ బాధ ఎలా ఉంటుందో తాను ప్రత్యక్షంగా చూశానని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఒక మహిళగా తన తల్లి భువనేశ్వరి అసెంబ్లీలో అవమానానికి గురైనప్పుడు ఎంతటి వేదన అనుభవించారో తనకు తెలుసని, అలాంటి పరిస్థితి మరే మహిళకూ రాకూడదనేదే తన లక్ష్యమని అన్నారు. వైఎస్ భారతి రెడ్డి గురించి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టినందుకు సొంత పార్టీ కార్యకర్తనే జైలుకు పంపించానని లోకేశ్ వెల్లడించారు. రాజకీయాలు, కుటుంబాలు వేరని, తమ పార్టీ మహిళల జోలికి - మిగతా3లో

## భారత్, అమెరికా ఉమ్మడి సైనిక విన్యాసాలు

- ఔలీ కొండల్లో డ్రోన్లు, ఆధునిక ఆయుధాలతో డ్రిల్స్
- ఉత్తరాఖండ్‌లో 'యుద్ధ అభ్యాస్-2026' 22వ ఎడిషన్ ఉమ్మడి సైనిక విన్యాసాలు
- డ్రిల్స్‌లో పాల్గొన్న 600 మంది సైనిక సిబ్బంది
- రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఆధునిక ఆయుధ వ్యవస్థల ప్రదర్శన




## ఏపీ పోలీసులు ఎఫ్‌బీఐగా నటిస్తున్నారు

- ఈ ఆదేశాలు ఎవరిచ్చారు?: జగన్
- చంద్రబాబు ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు
- ఎఫ్‌బీఐగా నటిస్తూ ఏపీ పోలీసులు సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని కోరారని వెల్లడి
- ఇది ప్రభుత్వ ప్రాయోజిత మోసమంటూ జగన్ విమర్శ
- ఈ చర్యతో ఏపీ పరువు తీశారంటూ మండిపడ్డ మాజీ సీఎం
- హామీల అమలుపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి హితవు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పోలీసులు అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులమంటూ నటిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన ఆరోపణలు చేశారు. సోషల్ మీడియా పోస్టులను తొలగించేందుకు రాష్ట్ర పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో జరుగుతున్న ప్రభుత్వ స్పాన్సర్డ్ మోసమని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. "చంద్రబాబు గారి రెడ్ బుక్ పాలన ఇప్పుడు ప్రపంచస్థాయికి చేరింది. ఇప్పుడు ఏపీ పోలీసులు ఎఫ్‌బీఐగా నటి స్తున్నారు! ఇది నకిలీ గుర్తింపు, కానీ ప్రజాస్వామ్యానికి నిజమైన ముప్పు" - మిగతా3లో




## మక్కాపై డ్రోన్ దాడి యత్నం.. స్పందించిన భారత్

- మక్కా సమీపంలో డ్రోన్ దాడి యత్నంపై భారత్ ఆందోళన
- దాడిని విజయవంతంగా తిప్పికొట్టిన సౌదీ అరేబియా
- ఇది ఉగ్రచర్యేనని, రెచ్చగొట్టే ప్రయత్నమని సౌదీ ప్రకటన
- సౌదీ సార్వభౌమాధికారంపై దాడులను ఖండించిన భారత్

# ఏపీలో 5 వేల శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం

- ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా తిరుమల
- ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా అభివద్ధి చేయడమే లక్ష్యం



**తిరుమల**

రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణమే లక్ష్యమని సీఎం చంద్రబాబు వెల్లడించారు. బుధవారం తిరుమలలో పలు అభివద్ధి కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్--1 వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం, రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా అభివద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన అనుభూతిని అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మికత, సేవాభావం, ఆధునిక సాంకేతికతను సమన్వయం చేస్తామని చెప్పారు. తిరుమల కొండల్లో 89.5 - మిగతా3లో

## కన్నడ లెజెండ్ అనంత్ నాగ్‌కు 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం

- భారతీయ సినిమాకు చేసిన సేవలకుగాను ఈ పురస్కారం..
- సెప్టెంబర్ 22న గుజరాత్‌లో అవార్డు ప్రదానం
- అనంత్ నాగ్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 300కి పైగా చిత్రాలు, 'మాల్గుడి డేస్'తో దేశవ్యాప్త గుర్తింపు



# గత ప్రభుత్వంలో పెట్టిన దొంగ కేసులన్నీ ఎత్తివేస్తాం

-మొదటిపేజీ తరువాయి

వస్తే మాత్రం దబిడి దిబిడేనని ప్రత్యర్థి పార్టీ నేతలను గట్టిగా హెచ్చరించారు. బుధవారం నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో పర్యటించిన లోకేశ్, 'కార్యకర్తే అధినేత' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వంపై, వైసీపీ అధినేత నేత జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఒకడు బుల్లెట్ దిగిందా అంటాడు. గెలవకపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్నాడు, ఏమైంది ఆ సన్యాసం? చంద్రబాబు జోలికి ఎవరు వచ్చినా మాడి మసైపోతారు. దేవుడు ఎవర్నీ వదిలిపెట్టడు," అంటూ పరోక్షంగా స్థానిక నేతలపై విమర్శలు గుప్పించారు.

### జగన్‌కు డీఎస్సీపై చర్చకు సవాల్

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం డ్రామా కంపెనీ నడిపిందని లోకేశ్ ధ్వజమెత్తారు. "కోడికత్తి, గులకరాయి వంటి డ్రామాలను ప్రజలెవరూ మర్చిపోలేదు. ఒక ముఖ్యమంత్రికి డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియకపోవడం ఆశ్చర్యం కలిగించింది. బహుశా వాళ్ల దృష్టిలో డీఎస్సీ అంటే డ్రగ్స్, శాండ్, చీప్ లిక్కర్ కావచ్చు. ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయని వాళ్లు, మేము అధికారంలోకి రాగానే 16,000 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహిస్తే విమర్శిస్తున్నారు. దమ్ముంటే డీఎస్సీపై చర్చకు రా.. టైమ్, డేట్, లొకేషన్ నువ్వే ఫిక్స్ చెయ్," అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సొంత బాబాయి హత్య కేసులో ఇప్పుడు ఈడీ విచారణ ఎదుర్కొంటున్నారని, నాడు 'నారాసుర రక్త చరిత్ర' అంటూ తమపై బురద చల్లారని మండిపడ్డారు.

### మాజీ మంత్రుల అవినీతిని ఎండగట్టిన లోకేశ్

గత ప్రభుత్వంలోని మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని లోకేశ్ ఆరోపించారు. మాజీ మంత్రి శిదిరి అప్పలరాజు కొడుకు యాక్సిడెంట్ చేసి ఒక యాదవుడిని చంపి పారిపోతే, ఆ కేసులో మరొకరిని ఇరికించాలని చూశారని విమర్శించారు. అలాంటి వ్యక్తిని జగన్ పరామర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. మరో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మద్యం కుంభకోణంలో రూ.400 కోట్లు సంపాదించి, ఆ డబ్బును కోడలి ఖాతాలో వేశారని, ఇప్పుడు ఆమెను కేసులో ఇరికించారని ఆరోపించారు. బీసీ నేతలైన అమర్‌నాథ్ గౌడ్, నందం సుబ్బయ్యలను వైసీపీ నేతలే పొట్టనపెట్టుకున్నారని, ఇప్పుడు కులం ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

### దొంగ కేసులన్నీ ఎత్తివేస్తాం: కార్యకర్తలకు భరోసా

2019 నుంచి 2024 మధ్య టీడీపీ కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన దొంగ కేసులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన ఎత్తివేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఇందుకోసం ఎంపీ బైరెడ్డి




శబరి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. కేసులు ఉన్న కార్యకర్తలు వెంటనే పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. మీరు ఇంట్లో పడుకుంటే, మీ కేసుల సంగతి మాకు ఎలా తెలుస్తుంది? మీపై ఉన్న కేసుల వివరాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి అని స్పష్టం చేశారు.

అదేవిధంగా, 2014-19 మధ్య టీడీపీ హయాంలో చేసిన పనులకు సంబంధించి ఆగిపోయిన బిల్లులను కూడా 99 శాతం క్లియర్ చేశామని, మిగిలినవి ఉంటే తెలియజేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాకుండా ఇప్పుడే ఈ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. కోవూరులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని లోకేశ్ అన్నారు. నియోజకవర్గంలో ఎనిమిది సార్లు గెలిచినా అన్నగారి విగ్రహం లేని లోటును వేమిరెడ్డి దంపతులు తీర్చారని అభినందించారు. కార్యకర్తే పార్టీకి అధినేత అని, వారి త్యాగాల వల్లే పార్టీ నిలబడి ఉందని కొనియాడారు. 'మై టీడీపీ' యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. **భరోసా**

2019 నుంచి 2024 మధ్య టీడీపీ కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన దొంగ కేసులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన ఎత్తివేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఇందుకోసం ఎంపీ బైరెడ్డి

శబరి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. కేసులు ఉన్న కార్యకర్తలు వెంటనే పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. మీరు ఇంట్లో పడుకుంటే, మీ కేసుల సంగతి మాకు ఎలా తెలుస్తుంది? మీపై ఉన్న కేసుల వివరాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి అని స్పష్టం చేశారు.

అదేవిధంగా, 2014-19 మధ్య టీడీపీ హయాంలో చేసిన పనులకు సంబంధించి ఆగిపోయిన బిల్లులను కూడా 99 శాతం క్లియర్ చేశామని, మిగిలినవి ఉంటే తెలియజేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాకుండా ఇప్పుడే ఈ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. కోవూరులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని లోకేశ్ అన్నారు. నియోజకవర్గంలో ఎనిమిది సార్లు గెలిచినా అన్నగారి విగ్రహం లేని లోటును వేమిరెడ్డి దంపతులు తీర్చారని అభినందించారు. కార్యకర్తే పార్టీకి అధినేత అని, వారి త్యాగాల వల్లే పార్టీ నిలబడి ఉందని కొనియాడారు. 'మై టీడీపీ' యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**విజయవాడ** : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో మరోసారి అధిష్ఠానం ఇన్‌ఛార్జ్ ల మార్పు ప్రక్రియను పూర్తి చేసింది. శరవేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాల నడుమ, మాణిక్యం ఠాగూర్ స్థానంలో కర్ణాటకకు చెందిన సీనియర్ నేత పీసీ మోహన్‌ను ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా ఏఐసీసీ నియమించింది. అయితే, 2014 రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ ఘోరంగా పడిపోయిన విషయాన్ని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పునాదులు కదిలిపోయిన చోట కేవలం పర్యవేక్షకులను, ఇన్‌ఛార్జ్‌లను మార్చడం వల్ల పార్టీకి కొత్త ఊపిరి వస్తుందా అంటే.. ప్రయోజనం శూన్యమనే సమాధానమే వస్తోంది. ఏపీ విభజనకు ముందు కాంగ్రెస్ పార్టీకి అత్యంత బలమైన కోర్ ఓట్ బ్యాంక్ ఉండేది. ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గాలు , దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి అభిమానులు కాంగ్రెస్‌కు వెన్నెముకగా నిలిచారు. కానీ, విభజన పర్యవసానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోగా.. ఆ సాంప్రదాయ ఓటు బ్యాంక్ మొత్తాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఖాతాలోకి మళ్లించుకుంది. గత పదేళ్లుగా వైఎస్సార్‌సీపీకి అదే ప్రధానమైన బలంగా మారింది. కాంగ్రెస్ పునర్వైభవం సాధించాలంటే ఆ కోల్పోయిన పునాదిని మళ్లీ దక్కించుకోవడం ఒక్కటే మార్గం, కానీ ఆ దిశగా పార్టీ కేంద్ర నాయకత్వం సీరియస్ ప్రయత్నాలు చేయడంలో పూర్తిగా విఫలమవుతోందనే విమర్శలు ఉన్నాయి.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి స్పష్టమైన క్షేత్రస్థాయి వ్యూహం లేకపోవడమే అతిపెద్ద బలహీనత. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు లేదా అసెంబ్లీ వేళల్లో ప్రెస్ మీట్లు పెట్టడం, సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేయడానికే రాష్ట్ర నాయకత్వం పరిమితమవుతోంది. వైఎస్ షర్మిలకు ఏపీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తర్వాత కొంతవరకు మీడియా మైలేజ్, క్యాడర్‌లో కొంత చలనం వచ్చినా.. అది ఓట్ల రూపంలోకి లేదా వైఎస్సార్‌సీపీ కోర్ ఓటు బ్యాంకును ఆకర్షించే స్థాయిలోకి మారలేదు. అసలైన జనాకర్షక నేతలు, క్షేత్రస్థాయిలో బలం ఉన్న స్థానిక నాయకత్వం లేకపోవడం వల్ల పార్టీ విస్తరణ ఆగిపోయింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు, రాష్ట్ర స్థాయిలో



వైఎస్సార్‌సీపీకి ఉన్న ఓటు బ్యాంకు స్వరూపం ఒకటే. కానీ ఏపీలో వైఎస్ఆర్‌సీపీని విమర్శించే క్రమంలో కాంగ్రెస్ పార్టీ టీడీపీ-బీజేపీ-జనసేన కూటమికి అనుకూలంగా ఉందనే భావన సాధారణ ప్రజల్లోకి వెళ్తోంది. ప్రత్యేకించి బీజేపీతో టీడీపీ పొత్తులో ఉన్న తరుణంలో, బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్‌కు మంచి అవకాశం ఉన్నప్పటికీ, కూటమి వైఫల్యాలపై ధ్వజమెత్తడంలో కాంగ్రెస్ వైఖరి స్పష్టంగా ఉండటం లేదనే విమర్శ ఉంది. ఈ వ్యూహాత్మక అయోమయం వల్ల మైనారిటీ, దళిత వర్గాలు కాంగ్రెస్ వైపు చూడటానికి వెనుకాడుతున్నాయి.కర్ణాటకకు చెందిన పీసీ మోహన్ నాయకత్వంలోనైనా ఏపీ కాంగ్రెస్ రూట్ మ్యాప్ మారుతుందా అన్నది ఇప్పుడు సవాలు. కర్ణాటకలో కాంగ్రెస్ సాధించిన విజయం, అక్కడ అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాల మోడల్‌ను ఏపీ ప్రజల్లోకి తీసుకెళ్లడం మోహన్‌కు కొంతవరకు కలసివచ్చే అంశం. అయితే, కేవలం విజయవాడ లేదా అమరావతిలోని పార్టీ కార్యాలయాల్లో సమీక్షలు నిర్వహించడానికే ప్రాధాన్యత ఇస్తే ఎలాంటి ఫలితం ఉండదు. బూత్ స్థాయి నుంచి కమిటీలను పునర్నిర్మించడం, కూటమి ప్రభుత్వం , ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ రెండింటికీ సమదూరం పాటిస్తూ సొంత అజెండాతో ప్రజల్లోకి వెళ్లడం తక్షణ అవసరం. రూట్ లెవల్‌లో నాయకత్వాన్ని తయారు చేయకుండా, డివైడ్ అయిన సాంప్రదాయ ఓటు బ్యాంకును ఆకట్టుకునేలా స్పష్టమైన ఆర్థిక-సామాజిక విధాన ప్రకటనలు చేయకుండా.. ఇన్‌ఛార్జ్‌లను ఎంతమందిని మార్చినా ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మిగిలిపోతుంది. కొత్తగా వచ్చిన పీసీ మోహన్ అయినా కేవలం ఢిల్లీ మార్గదర్శకాలను అమలు చేసే ప్రతినిధిగా మిగలకుండా, ఏపీ కాంగ్రెస్‌కు కొత్త శ్వాస ఊదేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# అనిల్‌కు దౌరమౌతున్న నెల్లూరు

**నెల్లూరు :** నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అడుగులు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుని, నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పదవిని దక్కించుకోవడమే లక్ష్యంగా అనిల్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టిని ఆకర్షించేందుకు, అధికార కూటమి నేతలతో పాటు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులను టార్గెట్ చేస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే, అనిల్ పడుతున్న ఈ ఆరాటం క్షేత్రస్థాయిలో ఆయనకు రాజకీయ లబ్ధిని చేకూరుస్తుందా అంటే.. సాధ్యం కాదనే సమాధానమే సొంత పార్టీ వర్గాల నుంచే వస్తోంది.జగన్ మోహన్ రెడ్డి నైజం తెలిసిన ఎవరికైనా అనిల్ ఆశలు నెరవేరడం అంత సులువు కాదని అర్థమైపోతుంది. ప్రస్తుతం నెల్లూరు సిటీ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్‌గా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. జగన్‌కు అత్యంత విశ్వసనీయుడిగా, ఆర్థికంగా , సామాజికంగా బలంగా ఉన్న చంద్రశేఖర్ రెడ్డిని పక్కనపెట్టి, గత ఎన్నికల్లో నరసరావుపేటకు వెళ్లి ఓటమిపాలై మళ్లీ నెల్లూరుకు వచ్చిన అనిల్ చేతికి సిటీ బాధ్యతలు అప్పగించే సాహసం జగన్ చేయకపోవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. వైసీపీ అధిష్టానం ఆలోచన శైలి ప్రకారం.. ఒకసారి నియోజకవర్గం మారిన తర్వాత లేదా ఓటమిపాలయ్యాక మళ్లీ పాత స్థానానికి పూర్తి స్థాయిలో రీ-ఎంట్రీ ఇవ్వడం దాదాపు అసాధ్యం.మరోవైపు నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీలోని ప్రధాన రెడ్డి సామాజికవర్గ నేతలెవరూ అనిల్ కుమార్ యాదవ్‌ను మళ్లీ జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పనిచ్చేందుకు సిద్ధంగా లేరు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆయన ప్రదర్శించిన ఏకపక్ష వైఖరి, సొంత పార్టీ నేతలతోనే విభేదించిన తీరు ఇంకా వారి మనసుల్లో మెదులుతూనే ఉంది. బిసి కార్డును వాడుకుని మళ్లీ తమ సామాజికవర్గానికి దక్కాల్సిన రాజకీయ అవకాశాలు, పట్టును అనిల్ కొట్టేస్తారనే భయం వారిలో బలంగా ఉంది. అందుకే జిల్లాలోని రెడ్డి సామాజికవర్గ సీనియర్లు అంతా అంతర్గతంగా అనిల్‌కు వ్యతిరేకంగా ఏకమవుతూ, ఆయనకు సిటీ బాధ్యతలు రాకుండా అధిష్టానం వద్ద గట్టిగానే అడ్డుకట్ట వేస్తున్నట్లు సమాచారం.స్థానిక ఎన్నికల హడావుడిని అడ్డం పెట్టుకుని, వేమిరెడ్డి దంపతులపై అనవసరమైన ఆరోపణలు, హడావుడి వ్యాఖ్యలు చేయడం ద్వారా తానే జిల్లాలో వైసీపీ తరపున ఏకైక పోరాట యోధుడినని ప్రాజెక్ట్ చేసుకోవడానికి అనిల్ ప్రయత్నిస్తున్నారు. అయితే, గతంలో వైసీపీలోనే ఉండి పార్టీకి కొండంత అండగా నిలిచిన వేమిరెడ్డిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం వల్ల అనిల్‌కు పార్టీ శ్రేణుల నుంచి కూడా పెద్దగా మద్దతు లభించడం లేదు. పైగా ఈ రకమైన అతి దూకుడు వల్ల స్థానికంగా ప్రశాంతంగా ఉన్న కేడర్‌లో కూడా అనవసర ఉద్రిక్తతలు పెరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.అనిల్ కుమార్ యాదవ్ ఎంతగా హడావుడి చేసినా, జగన్‌ను మెప్పించేందుకు ఎంతటి తీవ్ర వ్యాఖ్యలు చేసినా, రాబోయే రోజుల్లో ఆయనకు నెల్లూరు సిటీ టికెట్ లేదా ఇన్ ఛార్జ్ పదవి దక్కే అవకాశాలు దాదాపు శూన్యమనే ప్రచారం నెల్లూరు రాజకీయాల్లో గట్టిగా సాగుతోంది. స్వపక్షంలోనే సీనియర్ల నుంచి ఎదురవుతున్న తీవ్ర వ్యతిరేకత, అధిష్టానంలో చంద్రశేఖర్ రెడ్డికి ఉన్న ప్రాధాన్యత, జగన్ రాజకీయ వ్యూహాల దృష్ట్యా అనిల్ నెల్లూరు రీ-ఎంట్రీ ఒక కలగానే మిగిలిపోయే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఏపీలో 5 వేల శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం

-మొదటిపేజీ తరువాయి

శాతం గ్రీన్ కవర్ ఉందని, దీన్ని మరింత పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో శ్రీవారికి నిర్వహించే నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు, తిరుమలలోని వివిధ ప్రాంతాలను త్రీడీ సాంకేతికత ద్వారా భక్తులు వీక్షించే అవకాశం కల్పించారు. 6 డీవీఆర్ వర్చువల్ రియాలిటీ ద్వారా తిరుమల దర్శన అనుభూతిని ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. గతంలో ఉన్న ఎస్వీ మ్యూజియాన్ని ఆధునీకరించి పునః ప్రారంభించారు. శ్రీవారి వైభవం, తిరుమల చరిత్ర, పురాణ గాథలు, శ్రీవారి పరిణయం తదితర అంశాలను భక్తులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శించేలా టీటీడీ ఈ మ్యూజియాన్ని సిద్ధం చేసింది. తిరుమలలో భక్తుల రాకపోకలకు వీలుగా రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. రిలయన్స్ ఈ--మోబిలిటీ సీఈఓ నితిన్ సేత్, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్రా ఎల్లా, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా టీటీడీ సభ్యులతో కలిసి నారాయణ గిరి సర్కిల్ నుంచి ఎస్వీ మ్యూజియం వరకూ ఎలక్ట్రిక్ బస్సులో సీఎం ప్రయాణించారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికీ బీమా సదుపాయం కల్పించాలని టీటీడీ నిర్ణయించిందని సీఎం తెలిపారు. ఎల్ఐసీతో కలిసి ఆధార్ ఆధారిత ఆన్‌లైన్ బీమా అమలు చేయనున్నట్లు చెప్పారు. దురదృష్టవశాత్తూ తిరుమలలో భక్తుడు మరణిస్తే రూ.2 లక్షల ఆర్థిక సాయం అందేలా ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 5 వేల దేవాలయాలను శ్రీవాణి ట్రస్టు ద్వారా నిర్మాణం చేపడతామన్నారు. మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించాలని కోరుతున్నారని, దీనిపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో పాటు టీటీడీ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్యాలు చేరకపోతే ఈ సమావేశాలెందుకు?

-మొదటిపేజీ తరువాయి

దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు. "రుణాలు తీసుకున్న వారిలో 99 శాతానికి పైగా మహిళలు సకాలంలో తిరిగి చెల్లిస్తున్నారు. ఈ విషయంలో ఏపీ ఎస్‌హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలిచారు. కేవలం 0.67 శాతం మంది మాత్రమే చెల్లింపుల్లో విఫలమవుతున్నారు. వీరి నుంచి బకాయిలు వసూలు చేసేందుకు 'వన్ టైమ్ సెటిల్‌మెంట్' (ఓటీఎస్) విధానంపై ఆలోచించాలని బ్యాంకులకు సూచిస్తున్నాను" అని వివరించారు. రాష్ట్రంలో 15 శాతం ఆర్థిక వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే ఎల్‌నినో కారణంగా కొంత ఇబ్బందికర పరిస్థితి తలెత్తిందని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రతికూలతలను అధిగమించి ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా, రాష్ట్ర వ్యవసాయ రంగంలో కీలకమైన కౌలు రైతులకు రుణాలు సమృద్ధిగా అందించేందుకు బ్యాంకులు చొరవ చూపాలని ఆయన కోరారు.

## ఏపీ పోలీసులు ఎఫ్‌బీఐగా నటిస్తున్నారు..

-మొదటిపేజీ తరువాయి

అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. "చంద్రబాబు గారూ, ఇది పోలీసింగా? లేక రాజకీయ వేధింపుల కోసం చేస్తున్న ప్రభుత్వ ప్రాయోజిత మోసమా? ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న పోస్టులను తొలగించేందుకు ఏపీ పోలీసులే తమ అధికారిక ఈమెయిల్ నుంచి 'ఎక్స్'కు అభ్యర్థన పంపారని, కానీ అభ్యర్థన పంపిన సంస్థ పేరుగా 'ఎఫ్‌బీఐ'ని పేర్కొన్నారని 'ఎక్స్' సంస్థే ధ్రువీకరించింది. ఈ ఆదేశాలు ఎవరు ఇచ్చారు? ఎఫ్‌బీఐ పేరును ఎందుకు దుర్వినియోగం చేశారు?" అంటూ జగన్ ప్రశ్నల వర్షం కురిపించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల వైఫల్యం, డీఎస్సీ స్కామ్, అమరావతి దోపిడీ, రాష్ట్ర అప్పులు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడానికే ఈ కుట్ర చేశారా? అని ఆయన నిలదీశారు. పోలీసు యూనిఫాం చట్టాన్ని రక్షించడానికి ఉద్దేశించిందని, రాజకీయ సెన్సార్‌షిప్ కోసం కాదని హితవు పలికారు. ఈ చర్య ద్వారా విదేశీ దర్యాప్తు సంస్థ పేరును రాజకీయాల్లోకి లాగి ఆంధ్రప్రదేశ్ పరువును తీశారని, పోలీసు వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శకుల గొంతు నొక్కేందుకు వెచ్చిస్తున్న శక్తిని సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలుపై పెట్టాలని జగన్ సూచించారు. కరవుతో ఇబ్బంది పడుతున్న రైతులకు అండగా నిలవడం, ఉద్యోగాలు సృష్టించడం, రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టడం వంటి పనులు చేయాలన్నారు. ప్రభుత్వం తన పనితీరుపై నమ్మకంతో ఉంటే, విమర్శలకు సెన్సార్‌షిప్‌తో కాకుండా పనితీరు, పారదర్శకతతో సమాధానం చెప్పాలని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

## అడ్డగోలు విద్యా సంస్థలపై యాక్షన్ షురూ

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులను పావులుగా వాడుకుంటూ ప్రభుత్వంపై బురదజల్లేందుకు యత్నిస్తున్న కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పి, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన సంస్థలు రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులను రోడ్లపైకి ఎక్కించి ఆందోళనలు, నిరసనలు చేయిస్తుండటంపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇలాంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడుతున్న నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పోటీ పరీక్షల అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇప్పటికే తెచ్చిన ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు 2026 , జీవో నెంబర్ 9 మార్గదర్శకాలకు అనుగుణంగానే ప్రతి ప్రైవేటు కోచింగ్ సెంటర్ నడుచుకోవాల్సి ఉంటుంది. అయితే, నిబంధనలను బేఖాతరు చేస్తూ కొన్ని సంస్థల యజమానులు తెరవెనుక రాజకీయ వ్యవహారాలు నడుపుతున్నట్లు నిఘా వర్గాల పరిశీలనలో తేలింది. సంస్థలలో చేరిన అభ్యర్థులపై మానసిక ఒత్తిడి తెచ్చి, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసేలా ప్రేరేపిస్తున్నారని సీఎం దృష్టికి వచ్చింది.కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థులను ఉద్దేశపూర్వకంగా ఆందోళనలకు పురిగొల్పుతున్నారని ప్రభుత్వం తేల్చింది. కెరీర్ నిర్మించుకోవాల్సిన అమూల్యమైన సమయంలో విద్యార్థులను రాజకీయ ప్రేరేపిత నిరసనల్లో భాగస్వాములను చేయడం తీవ్రమైన నేరమని ప్రభుత్వం హెచ్చరించింది. నిబంధనలను ఉల్లంఘించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే సంస్థల గుర్తింపు రద్దు చేయడంతో పాటు, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.విద్యార్థులు, నిరుద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అయితే ప్రైవేటు కోచింగ్ సెంటర్ల ముసుగులో రాజకీయ కుట్రలు పన్నుతూ వ్యవస్థలను అస్థిరపరచాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది. నిబంధనల పరిధిలోనే సంస్థలు కార్యకలాపాలు సాగించాలని, విద్యా వాతావరణాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించింది.

## లోకల్ ఎన్నికల కోసం రిజర్వేషన్ వివాదం

**తిరుపతి :** జీవో జారీ చేసినా ఏపీలో లోకల్ బాడీ ఎన్నికలు జరగవు.. బీసీలకు ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లను కోర్టు కొట్టేస్తుంది, ఆ తర్వాత నెపాన్ని న్యాయస్థానాలపైకి నెట్టి ప్రభుత్వం నాటకాడుతుంది అని వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపణలు గుప్పిస్తున్నారు. మరోవైపు, ఎన్ని న్యాయపరమైన అడ్డంకులు వచ్చినా బీసీలకు 34 శాతం కోటా అమలు చేసి తీరుతాం అని టీడీపీ నాయకత్వం స్పష్టం చేస్తూ 'జయహో బీసీ' సభల ద్వారా తమ బీసీ ఓటు బ్యాంక్‌ను పటిష్టం చేసుకునే పనిలో పడింది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ వివాదం ఏమిటి? చంద్రబాబు సవాలు వెనుక ఉన్న రాజకీయ వ్యూహమేంటి? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం జీవోలు విడుదల చేసింది. అయితే, సుప్రీంకోర్టు గతంలో పలు తీర్పుల్లో.. ఎస్సీ, ఎస్టీ, బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్ల మొత్తం శాతాన్ని 50 శాతం పరిమితి దాటకూడదని స్పష్టమైన గీత గీసింది. ప్రస్తుతం ఏపీలో ఎస్సీలకు 15%, ఎస్టీలకు 6% రిజర్వేషన్లు ఉన్నందున, బీసీలకు 34% ఇస్తే మొత్తం రిజర్వేషన్లు 55% నుండి 61% వరకు చేరుకుంటాయి. 2019లో కూడా అప్పటి ప్రభుత్వం 34% ఇస్తే హైకోర్టు , సుప్రీంకోర్టులు దాన్ని కొట్టివేశాయి. దీనివల్ల రిజర్వేషన్లు 50% దాటితే న్యాయపరంగా మళ్లీ చిక్కులు వస్తాయన్నది జగన్ వాదనకు ప్రాతిపదిక.చంద్రబాబు నాయుడు అనుభవజ్ఞుడైన నాయకుడు. కోర్టు తీర్పుల పరిమితి ఆయనకు తెలియనిది కాదు.

# కమల్ అమృత్ వాణి-258



వినయేన మహత్వం హి వర్ధతే న తు మానతః।
ఫలభారనతా వృక్షాః సత్పురుషాశ్చ తాదృశాః॥
తాత్పర్యం.
వృక్షం ఫలాలతో నిండినప్పుడు కొమ్మలు వంగుతాయి.అలాగే నిజమైన గొప్పతనం పెరిగిన కొద్దీ మనిషిలో అణకువ మరింత పెరగాలి.విజయం వచ్చినప్పుడు ఇతరులను తక్కువగా చూడటం గొప్పతనం కాదు,అది అహంకారం. తన ప్రతిభను గుర్తించు కుంటూనే ఇతరుల ప్రతిభను గౌరవిం చగలగడం నిజమైన ఉన్నతత్వం.ఎత్తుకు ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే హృదయమే అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**-మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు**

**వేంపల్లె సెప్టెంబరు 16 (కదిలించే వార్త):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సత్యకుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారని ఆమె తెలిపారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు స్క్రీనింగ్ కేంద్రాల ఏర్పాటు, 108 అంబులెన్స్‌ల సంఖ్య పెంపుతో పాటు వాటికి జీపీఎస్ వ్యవస్థ అనుసంధానం, వైద్య ఆరోగ్యశాఖలో వేలాది మందిని పారదర్శకంగా నియమించడం వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది హాజరు శాతాన్ని పెంచడంతో పాటు రోగుల సౌకర్యార్థం అవుట్ పేషెంట్ (ఓపీ) కౌంటర్లు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏబీహెచ్‌ఏ) నమోదు కేంద్రాలను పెంచి వేచి ఉండే సమయాన్ని తగ్గించే చర్యలు తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు రూపొందిస్తూ వైద్య సేవలను మరింత సులభతరం చేస్తున్నారని సుష్మ పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా భగవంతుని ఆశీస్సులతో ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని స్థానిక బీజేపీ నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు దొంతు సుమన్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీను, వృషభాచలేశ్వర ఆలయ కమిటీ సభ్యుడు సునీల్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌభాగ్య, చరణ్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పులివెందులలో కాల్పుల కలకలం

**-గన్‌మెన్‌ల కేటాయింపుపై పునఃసమీక్షించాలి: రహమతుల్లా ఖాన్**

**వేంపల్లె సెప్టెంబరు 16 (కదిలించే వార్త):**





పులివెందుల మైత్రి లేఔట్‌లో వినాయక విగ్రహం వద్ద టీడీపీకి చెందిన పుష్పనాథ్‌రెడ్డి, అక్కుల విజయ్‌కుమార్‌రెడ్డి వర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ, అనంతరం గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరపడం పట్ల కడప జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షుడు రహమతుల్లా ఖాన్ స్పందించారు.ఈ సందర్భంగా రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ పులివెందుల వంటి ప్రశాంత ప్రాంతంలో కాల్పుల ఘటన చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు. ప్రాణహాని ముప్పు ఉన్న వ్యక్తులకు మాత్రమే గన్‌మెన్‌లను కేటాయించేలా నిబంధనలను పునఃసమీక్షించాలని జిల్లా ఎస్పీని కోరారు.ప్రాణహాని లేని పలువురు రాజకీయ నాయకులకు గన్‌మెన్‌లను కేటాయించడంతో వాటిని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆరోపించారు. భద్రతా సిబ్బంది కేటాయింపుపై సమగ్రంగా పరిశీలన జరిపి, అవసరం లేని చోట గన్‌మెన్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు భయాందోళనలు కలిగించే విధంగా కాల్పుల ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గన్‌మెన్‌ల కేటాయింపుపై అవసరమైతే సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరుతూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తామని రహమతుల్లా ఖాన్ తెలిపారు.

## ఘనంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ**



**వేంపల్లె సెప్టెంబరు 16 (కదిలించే వార్త):**

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను వేంపల్లె బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రవి యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్ యాదవ్ ఎదగడం ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనమన్నారు. పార్టీ అభివృద్ధితో పాటు ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తున్నారని తెలిపారు.ఆరోగ్య శాఖ నిర్వహణ అత్యంత కీలకమైన బాధ్యత అని, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేయడం, వైద్య విద్యను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకుని పరిపాలనా పరిష్కారాల దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాలను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి దృక్పథాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సత్యకుమార్ యాదవ్ కీలకంగా పనిచేస్తున్నారని గాలి హరిప్రసాద్ అన్నారు.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రరెడ్డి, పుష్పలత నాయక్, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు ముద్ది శివకృష్ణ, రంగారెడ్డి, సురేష్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ జోయల్ వెస్లీ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాపాగ్ని నది ఆక్రమణలను తొలగించాలి

**-తహసీల్దార్‌కు గ్రామస్థుల వినతిపత్రం**



**వేంపల్లె సెప్టెంబరు 16 (కదిలించే వార్త):**

స్థానిక పాపాగ్ని నది ఇరువైపులా ఆక్రమణకు గురైన ఏటి భూములను వెంటనే తొలగించాలని వేంపల్లె గ్రామస్థులు కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ శివశంకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.వేంపల్లె నుంచి కుమ్మారాంపల్లి, వీరన్నగట్టుపల్లి వరకు పాపాగ్ని నదికి ఇరువైపులా కొంతమంది ఆక్రమణదారులు ఏటి స్థలాలను ఆక్రమించడంతో నది ప్రవాహ మార్గం క్రమంగా కుదించుకుపోయిందని గ్రామస్థులు తెలిపారు. గత 40 ఏళ్లుగా పాపాగ్ని నది ఎంతో విశాలంగా ఉండేదని, ప్రస్తుతం ఆక్రమణల కారణంగా వంక మాదిరిగా మారిందని పేర్కొన్నారు.నది ఆక్రమణల విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు మూడేళ్ల క్రితం భారీ వర్షాలు కురిసి పాపాగ్ని నది ఉధృతంగా ప్రవహించడంతో ఆక్రమణలకు గురైన ప్రాంతాల్లో కొంత భాగం తొలగిపోయిందన్నారు.అయితే ఆ తర్వాత కొంతమంది ఆక్రమణదారులు జేసీబీల సహాయంతో నది ప్రవాహానికి అడ్డుకట్టలు వేసి తిరిగి ఏటి స్థలాలను ఆక్రమించుకున్నారని గ్రామస్థులు తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు నది ప్రవాహానికి ఆటంకం ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే నది పరివాహక ప్రాంతంలో సర్వే నిర్వహించి, ఏటి భూముల హద్దులను గుర్తించి, అక్రమ ఆక్రమణలను తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి పాపాగ్ని నది సహజ ప్రవాహ మార్గాన్ని పరిరక్షించేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

# పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాల స్వీకరణ

**-రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారుల సమావేశం**

**వేంపల్లెసెప్టెంబరు 16 (కదిలించే వార్త):**

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వేంపల్లె మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్లపై రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు, సూచనలను అధికారులు స్వీకరించారు. బుధవారం వేంపల్లెలోని ఎంపీడీఓ కార్యాలయంలో పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాల స్వీకరణకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.డీడీఓ వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డితో పాటు వైసీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలు, పంచాయతీల పరిధిలో ప్రతిపాదించిన పోలింగ్ స్టేషన్ల వివరాలను ఎంపీడీఓ కుళాయమ్మ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఏవైనా అభ్యంతరాలు, ఇబ్బందులు లేదా మార్పులు అవసరమైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు సులభంగా చేరుకునే ప్రదేశం, భవనం అందుబాటు, మౌలిక వసతులు, భద్రత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.వేంపల్లెలోని రాజీవ్‌నగర్, బక్కన్నగారిపల్లె, అశోక్‌నగర్ ప్రాంతాల్లో ప్రతిపాదించిన పోలింగ్ స్టేషన్లపై జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి అభ్యంతరాలను ఎంపీడీఓ కుళాయమ్మ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా ప్రాంతాల ఓటర్లకు అనుకూలంగా, సౌకర్యవంతంగా ఉండే ప్రదేశాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు.రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు తెలిపిన అభ్యంతరాలు, అందజేసిన వినతులను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మార్పులు చేపట్టేందుకు కృషి చేస్తామని ఎంపీడీఓ కుళాయమ్మ, డీడీఓ వెంకటసుబ్బయ్య హామీ ఇచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి, వైసీపీ ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, బాబా షరీఫ్, భారతి, టీడీపీ నేతలు వేమా కుమార్, తెలంగాణ వలి, మడక శ్రీనివాసులు, మహమ్మద్, వీరభద్రతో పాటు పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





# నూతన భవన నిర్మాణానికి రూ.25 వేల విరాళంలి

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 16**

పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్డు మార్గంలో నిర్మాణంలో ఉన్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన సముదాయం నిర్మాణానికి వేంపల్లి విశ్రాంత మండల విద్యాశాఖాధికారి రామిరెడ్డి రామమోహన రెడ్డి కుటుంబ సభ్యులు తమ వంతు సహకారాన్ని అందించారు. వేంపల్లికి చెందిన వైద్య దంపతులు డాక్టర్ హరికిరణ్ రెడ్డి, డాక్టర్ అరుణకుమారి తమ ముద్దుల కుమార్తె ధృతి సాయి ఐదవ పుట్టినరోజు సందర్భంగా రూ.25,000 నగదు విరాళాన్ని సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందజేశారు. పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవతో అనుసంధానం చేస్తూ నూతన భవన నిర్మాణానికి సహాయం చేయడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు నిర్మిస్తున్న ఈ భవనం భవిష్యత్తులో ఉచిత విద్యా కార్యక్రమాలు, నేత్రదాన అవగాహన, యువతకు నైపుణ్య శిక్షణలు, సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నారి ధృతి సాయి పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు అందించిన విరాళం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. వైద్య దంపతులు హరికిరణ్ రెడ్డి, అరుణకుమారి మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని, సేవాసమితి చేపడుతున్న కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు క్రిష్ణారెడ్డి, చాంద్ బాషా తదితరులు పాల్గొని దాతలను అభినందించారు. సేవాసమితి తరఫున ధృతి సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దాత కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



# మున్సిపాలిటీలో కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

**-ప్రజల సమస్యల పరిష్కారానికి హామీ**

**పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 16:**

పులివెందుల మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు మున్సిపల్ కమిషనర్ శివ తనూజ క్షేత్రస్థాయి పర్యటన (ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్) చేపట్టారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ఆమె,స్థానిక ప్రజలతో స్వయంగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.?పర్యటన సందర్భంగా స్థానికులు ప్రధానంగా తాగునీటి సరఫరా,డ్రైనేజీ వ్యవస్థ,పారిశుద్ధ్యం,వీధి దీపాల నిర్వహణ తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలన్నింటినీ శ్రద్ధగా విన్న కమిషనర్ తనూజ,వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.?పట్టణాన్ని పరిశుభ్రంగా,సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం కూడా అవసరమని,పారిశుద్ధ్య నిర్వహణకు స్థానికులు సహకరించాలని ఆమె కోరారు.నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తూ సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించవద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# అగ్రహారంలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం



**-పోటీపడి రూ.2 లక్షలకు వినాయక లడ్డూను దక్కించుకున్న పోచిమిరెడ్డి వెంకటరమణారెడ్డి (బాబురెడ్డి)**

**సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 16**

సింహాద్రిపురం మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుడికి నిర్వహించిన ప్రత్యేక పూజలు,అనంతరం ఏర్పాటు చేసిన లడ్డూ వేలం పాట భక్తుల ఉత్సాహం మధ్య కోలాహలంగా సాగింది.?ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన పలువురు భక్తులు పోటీపడగా,చివరకు ప్రముఖులు పోచిమిరెడ్డి వెంకటరమణారెడ్డి (బాబురెడ్డి) అత్యధికంగా రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు) పలికి లడ్డూను కైవసం చేసుకున్నారు.స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా బాబురెడ్డి ఆకాంక్షించారు.?లడ్డూ వేలం పాట ముగిసిన అనంతరం నిర్వాహకులు,గ్రామ ప్రముఖులు బాబురెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం గణపతి నిమజ్జన శోభాయాత్ర భజనలు, మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఘనంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువ కులు,మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పట్టణ ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం దిశగా మంత్రి సత్యకుమార్ చొరవ

-హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు తిక్కస్వామి నగర్‌లో మున్సిపల్ స్థల పరిశీలన
-ప్రజల సౌకర్యమే ప్రాధాన్యం.. హిందూ స్మశాన వాటికకు అనువైన స్థలంపై మంత్రి సత్యకుమార్ పరిశీలన
-ప్రతిపాదనలు సిద్ధం చేసి డీఎంఏకు పంపాలని మున్సిపల్ కమిషనర్‌కు మంత్రి ఆదేశం
-"గతంలో పరిశీలించిన స్థలం ప్రజలకు అనుకూలంగా లేదు.. అందుకే ప్రత్యామ్నాయంగా తిక్కస్వామి నగర్‌లో స్థలాన్ని పరిశీలించాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్
-"ధర్మవరం ప్రజలకు ఇబ్బందులు లేకుండా హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలన్నదే మా ఉద్దేశం -- మంత్రి సత్యకుమార్ యాదవ్"
-"ప్రజలకు అందుబాటు, రాకపోకలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని స్మశాన వాటికకు స్థలాన్ని పరిశీలించాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్"




కదిలించే వార్త ధర్మవరం, సెప్టెంబర్ 16:--

ధర్మవరం పట్టణంలో హిందూ స్మశాన వాటికకు స్థల కొరత కారణంగా ప్రజలు శవసంస్కారాల సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా బుధవారం ధర్మవరం పట్టణంలోని తిక్కస్వామి నగర్ వద్ద ధర్మవరం మున్సిపల్ ఐడీఎస్ఎంటీ పరిధిలో ఉన్న స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలించారు. హిందూ స్మశాన వాటికకు తగిన స్థలం లేకపోవడంతో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గతంలో మలినేనిపల్లి ప్రాంతంలోని డంప్‌యార్డ్ వద్ద స్మశాన వాటిక ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టారు. అయితే పట్టణ ప్రజల రాకపోకలకు దూరంగా ఉండటం, ప్రజలకు అవసరమైన అందుబాటు మరియు సౌకర్యాల పరంగా అనుకూలంగా ఉండకపోవచ్చనే అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే పట్టణ ప్రజలకు మరింత అందుబాటులో ఉండే ప్రాంతంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అవకాశం ఉన్న స్థలంగా తిక్కస్వామి నగర్ వద్ద ఉన్న మున్సిపల్ ఐడీఎస్ఎంటీ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. స్థల విస్తీర్ణం, రాకపోకలకు అనుకూలత, భవిష్యత్ అవసరాలు, స్మశాన వాటిక ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఉన్న అవకాశాలను మంత్రి పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలను సమగ్రంగా సిద్ధం చేసి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డీఎంఏ) వారికి పంపించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని, అవసరమైన అనుమతులు మరియు తదుపరి చర్యలను వేగవంతం చేసి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రజలకు అత్యంత అవసరమైన మౌలిక సదుపాయాల్లో భాగంగా హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో శవసంస్కారాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ స్థల పరిశీలన చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. గతంలో పరిశీలించిన స్థలంలోని ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరో చూపుతున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కుమారుని జన్మదిన వేడుకలు

కదిలించే వార్త, ధర్మవరం, సెప్టెంబర్ 16:



ధర్మవరం మాజీ శాసనసభ్యులు గోనుగుంట్ల సూర్యనారాయణ (వరదాపురం సూరి) కుమారుడు, యువ నాయకుడు గోనుగుంట్ల నితిన్ సాయు జన్మదిన వేడుకలు బుధవారం ప్రియాంక నగర్‌లోని సూరి వ్యక్తిగత కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నితిన్ సాయుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి ధర్మవరం అభివృద్ధికి చేసిన పలు కార్యక్రమాలను వివరించారు. ఆయన త్వరలో తిరిగి రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పద్మావతమ్మ, సుజాతమ్మ, ప్రభావతి, అరుణ, ఏలుకుంట్ల అప్పస్వామి, పెద్దాయప్ప, చెన్నారెడ్డి, బిల్వంపల్లి నారాయణస్వామి, రామకృష్ణ, బొడిగల గిరి, నారాయణస్వామి యాదవ్, చిలకం సూర్యనారాయణరెడ్డి, రాప్తాటి రాము, గోపాలకృష్ణ, కట్టుబడి వీరన్న, దర్శినమల నాగరాజు, మలకాపురం హరి, బాల, బాబయ్య, సూరి, పోతుకుంట మధు, రామకృష్ణ, సూరి, శ్రీనివాసులు, మల్లేనిపల్లి రాజు, సుబ్బరావుపేట గంగాధర్, షేక్ షావలి, తిప్పేపల్లి శ్రీరాములు, జయశంకర్, రాజారెడ్డి, ఇమాం సాబ్, అంజినాయక్, గొడ్డుమర్రి క్రిష్ట, నారాయణ, రామాంజి, వన్నూరప్ప, ఓబులనాయునిపల్లి రామకృష్ణ, క్రిష్ణంరాజు, నగేష్, లచ్చేనాయక్, ధర్మపురి రాజు, గంధమనేని నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నందిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన





-సిబ్బందికి సీఐ నరసింహులు పలు సూచనలు

వేంపల్లి, సెప్టెంబరు 16 (కదిలించే వార్త):

గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో నందిపల్లి చెరువు వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును వేంపల్లి సీఐ నరసింహులు బుధవారం పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సీఐ సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఐ నరసింహులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గణేష్ విగ్రహాల నిమజ్జనం సజావుగా పూర్తయ్యేందుకు పోలీసు శాఖ తరఫున అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

# గణేష్ నిమజ్జన మార్గంలో డ్రోన్ నిఘా





-విగ్రహాల రాకపోకలను పరిశీలించిన సీఐ నరసింహులు

వేంపల్లె సెప్టెంబరు 16 (కదిలించే వార్త):

గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకుని వేంపల్లె నుంచి నందిపల్లి చెరువు వరకు, వేముల వైపు నుంచి నందిపల్లి చెరువు వరకు నిమజ్జన మార్గంలో పోలీసులు డ్రోన్ ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. బుధవారం సీఐ నరసింహులు డ్రోన్ నిఘాను పర్యవేక్షిస్తూ విగ్రహాల రాకపోకలను పరిశీలించారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ధృతిసాయి పుట్టినరోజు సందర్భంగా భవితా కేంద్రానికి రూ.25 వేల విరాళం




-దివ్యాంగ చిన్నారులకు ఏడాది పాటు పాలు, పండ్లు పంపిణీ

వేంపల్లె సెప్టెంబరు 16 (కదిలించే వార్త):

చిన్నారి ధృతిసాయి ఐదవ పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు భవితా కేంద్రంలోని దివ్యాంగ చిన్నారుల సంక్షేమానికి రూ.25 వేల విరాళం అందజేశారు.వేంపల్లికి చెందిన వైద్య దంపతులు డాక్టర్ హరికిరణ్‌రెడ్డి, డాక్టర్ అరుణకుమారి తమ కుమార్తె ధృతిసాయి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ విరాళాన్ని ఎంఈఓ-1 వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో భవితా కేంద్రానికి అందించారు. విరాళం మొత్తంతో కేంద్రంలో విద్యాభ్యాసం చేస్తున్న దివ్యాంగ చిన్నారులకు ఏడాది పాటు ప్రతిరోజూ పాలు, పండ్లు పంపిణీ చేయాలని దాతలు సూచించారు.పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవతో అనుసంధానం చేసి దివ్యాంగ చిన్నారుల సంక్షేమానికి సహకరించడం అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు. భవితా కేంద్రం తరఫున చిన్నారి ధృతిసాయికి ఐదవ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, దాత కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్, ఉర్దూ హెచ్ఎం ప్రసాద్, భవితా కేంద్రం సిబ్బంది ఐఈఆర్‌పీ యశోద, సీజీవీ సుజాత, ఎంఐఎస్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబొరేటరీని తనిఖీ సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 16 పులివెందుల:



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు నాణ్యమైన, ఖచ్చితమైన వైద్య పరీక్షల సేవలను వేగవంతంగా అందించాలని పులివెందుల సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ల్యాబ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ల్యాబొరేటరీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు, రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... త్వరితగతిన ఫలితాలు: రక్త పరీక్షలతో పాటు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలను త్వరితగతిన పూర్తి చేసి రోగులకు నివేదికలు అందించాలి. రికార్డుల నిర్వహణ: నిత్యం నిర్వహించే పరీక్షల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలి. పరిశుభ్రత, నిల్వలు: ల్యాబొరేటరీలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ, పరీక్షలకు అవసరమైన రీజెంట్లు (కెమికల్స్), పరికరాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలి. విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరహర పుత్రునికి ప్రత్యేక పూజలు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 16



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా వినాయక చవితి

-ఆకర్షణీయంగాదచిన్న ఊరిలో పెద్ద ధర
-ఘనంగా వినాయక చవితి వేడుకలు

లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 16



లింగాల మండలం అంకెవారిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాట ఈసారి అందరి దృష్టిని ఆకర్షించింది., గ్రామానికి చెందిన అంకె. గంగా పవన్ ఏకంగా ?63,000/- చెల్లించి గణేష్ లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. కని విని ఎరుగని రీతిలో లడ్డూకు భారీ ధర పలకడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. లడ్డూ వేలం పాట ప్రారంభించిన రెండో సంవత్సరంలోనే ఇంత భారీ స్థాయిలో ధర పలకడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భక్తితో, ఐకమత్యంతో గ్రామ ప్రజలు వేలం పాటలో పాల్గొనడం ఎంతో ప్రత్యేకంగా నిలిచింది. వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొని గణేష్ లడ్డూను సొంతం చేసుకున్న అంకె. గంగా పవన్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ లడ్డూ వేలం పాట కేవలం ఒక వేలం మాత్రమే కాకుండా, గ్రామ ప్రజల భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది. రానున్న సంవత్సరాల్లో కూడా ఇదే విధంగా గణేష్ ఉత్సవాలు మరింత వైభవంగా జరగాలని, గ్రామం సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు

# 14వ వార్డులో 500 మందికి అన్నదానం




కదిలించే వార్త ధర్మవరం సెప్టెంబర్ 16:

ధర్మవరం: పట్టణంలోని జగజ్జీవన్ రామ్ నగర్‌లో వినాయక నిమజ్జనం సందర్భంగా 14వ వార్డులో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 14వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ కిరోసిన్ పోతలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కిరోసిన్ పోతలయ్య కుటుంబ సభ్యులు, స్టోర్ డీలర్ గజ్జల సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు, వార్డు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల దరఖాస్తుకు సెప్టెంబర్ 18 వరకు గడువు పెంపు

-మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో

కదిలించే వార్త -- ధర్మవరం, సెప్టెంబర్ 16:



ధర్మవరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద సామాజిక భద్రత పింఛన్లకు దరఖాస్తు చేసుకునే గడువును సెప్టెంబర్ 18వ తేదీ వరకు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, ఎంపీడీవో వెంకటేశు తెలిపారు. ఇంకా పెన్షన్‌కు అర్హత ఉండి దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని వారు స్పష్టం చేశారు.

## చిన్నశేష వాహనంపై పాండురంగని అలంకారంలో శ్రీ మలయప్ప





**తిరుమల కదిలించే వార్త 16 సెప్టెంబర్**

తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం ఉదయం శ్రీ మలయప్ప స్వామివారు పాండురంగస్వామి అలంకారంలో ఐదు తలల చిన్న శేషవాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. చిన్నశేష వాహనం – కుటుంబ శ్రేయస్సు పురాణ ప్రాశస్త్యం ప్రకారం చిన్నశేషుడిని వాసుకి (నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని దర్శిస్తే కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. ఈ వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి, సివిఎస్వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఆనంద కోలాహాల మధ్య వినాయక నిమజ్జనం





**సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 16**

సింహాద్రిపురం లో బుదవారం 3 వ రోజు సాయంత్రం వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాలు ఆనంద కోలాహాల మధ్య కొనసాగాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా వినాయక చవితిని పురస్కరించుకుని మూడు రోజులపాటు వినాయకునికి విశేష పూజలు కొనసాగి బుధవారం నిమజ్జనానికి బ్యాండు మేళాలు దప్పువాయుద్యాల కోలాట ప్రదర్శనం మధ్య తరలి వెళ్ళాయి. వీటిలో భాగంగానే 22 విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్ళాయి రాత్రి 12 గంల వరకు నిమజ్జన కార్యక్రమాలు కొనసాగగా మరో రెండు వినాయక విగ్రహాలు గురు శుక్ర వారాలల నిమజ్జనం చేసేందుకు కమిటీ సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు అదేవిధంగా సింహాద్రిపురంలోని సినిమాహల్ సమీపంలో ఏర్పాటు చేసిన 18 అడుగుల బారీ వినాయక విగ్రహం వద్ద స్వామి లడ్డును బి జె పి భాస్కరరెడ్డి వేలంపాటలో రూ70 వేలకు పాట పాడి లడ్డును సొంతం ఆలాగే కసుమూరు రోడ్డు విగ్రహం వద్ద ధనుంజయ రెడ్డి రూ 51 వేలకు పాటపాడి స్వావి లడ్డును దక్కించుకున్నారు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద భువన పల్లి జాహ్నవి రూ 30 వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు ఆయా విగ్రహాల వద్ద ఇంకా లడ్డు వేలం పాటలు కొనసాగుతూ న్నాయి నిడివెల్ల బ్రిడ్జి సమీపం లో నిమజ్జనానికి విగ్రహాలు తరలివెల్లగా నిమజ్జన సందర్భంగా పోలీసు సిబ్బంది కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు నిర్వహించారు

## మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం

**-పులివెందుల దివ్యాంగుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ**



**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 16**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పులివె ందులలోని దివ్యాంగుల ఆశ్రమంలో ఘనంగా సేవా కార్యక్రమం నిర్వహి ంచారు.సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఆశ్రమ నివాసితులకు బ్రెడ్లు, తాజా పండ్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు మంత్రి చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.జన్మదినాన్ని ఆడంబరాలకు పోకుండా ఇలా సేవా కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ?అనంతరం నాయకులు ఆశ్రమ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.దివ్యాంగులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు ప్రదీప్ రెడ్డి,మండల అధ్యక్షుడు వై.నవీన్,ఎస్టీ మోర్చా జిల్లా ప్రతినిధి అనిల్ కుమార్, నాయకులు కోడి మూర్తి శ్రీరాములు,తిరుపాల్ రెడ్డి, హరి సుధీర్,రక్షిత్ చౌదరి, యుగంధర్,తరుణ్, జయకృష్ణ తదితర పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహ వాహనంపై శ్రీరంగనాథుడు

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 16**



పులివెందులోని శ్రీరంగనాథ స్వామి వారి నూలు పూజ మరియు పవిత్ర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన బుధవారం శ్రీరంగనాథ స్వామి వారు సింహ వాహనంపై కొలువు తీరారు .శ్రీదేవి ,భూదేవి సమేత అయిన శ్రీ రంగనాథుడు సింహవాహనంపై కొలువుండగా ఆలయ అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ, ఫణి శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం స్వామివారికి యధావిధిగా అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఉదయదారులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని సేవ చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ పలగాని రామ్నాథ్ , మరక నాగేశ్వరరావు, శ్రీరంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు రాయల్ ,ప్రతినిధులు ఆలమూరు రమేష్, మల్లికార్జున, తొలి శాకు సురేష్ , ఆలయ అధికారి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు







**కదిలించే వార్త ధర్మవరం, సెప్టెంబర్ 16:**

ధర్మవరం పట్టణంలోని శివానగర్‌లో వెలసిన శివాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి చేరుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రజలకు ఎల్లప్పుడూ మంచి జరగాలని, ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పరమశివుడిని ప్రార్థించారు. అనంతరం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉమ్మడి అనంతపురం జిల్లా మరియు ధర్మవరం నియోజకవర్గ అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు తమ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్డీఏ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తలకు మంత్రి స్వయంగా భోజనం వడ్డించారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జన్మదిన వేడుకలను ప్రజల మధ్య నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని భోజనం వడ్డించడం ద్వారా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలతో తనకున్న అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎన్డీఏ కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా చిన్నశేష వాహనసేవలో కనువిందు చేసిన కళా వైభవం

**-9 రాష్ట్రాల నుంచి 20 కళాబృందాలు -- 539 మంది కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**తిరుమల కదిలించే వార్త 16 సెప్టెంబర్**





శ్రీ మలయప్పస్వామివారు చిన్నశేష వాహనంపై తిరువూడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. స్వామివారి వాహనసేవకు ముందు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమతమ సంప్రదాయ కళారూపాలను భక్తి, సంగీతం, నృత్య సమ్మేళనంతో ప్రదర్శించి భక్తులను పరవశింపజేశారు. ఈ సందర్భంగా 9 రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాల నుంచి 539 మంది కళాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ ప్రాంతాల కళా సంప్రదాయాలను తిరుమలలో ఆవిష్కరించారు వైవిధ్యమైన కళారూపాలతో అలరించిన కళాకారులు శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల కళాకారులు దేవేరులతో చిన్నశేష వాహనం, భరతనాట్యం, ఒడిశీ, గరగాటం తదితర కళారూపాలను ప్రదర్శించారు. శాస్త్రీయ నృత్యాలతో పాటు జానపద కళారూపాలు కూడా భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ కళాబృందాలు ఎదుకుల వైభవం, కోలాటం ప్రదర్శించగా, పుదుచ్చేరి కళాకారులు ఒయ్యిళ్లాట్టంను ప్రదర్శించారు.మహారాష్ట్ర కళాకారుల దగర్ గాజా, డ్రీమ్స్, అస్సాం కళాకారుల బోర్థాల్, పశ్చిమబెంగాల్ కళాబృందాల ఒడిశీ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఒకే వేదికపై భారతీయ సంస్కృతి వైభవం శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక ప్రదర్శనలు "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పాయి. దేశంలోని వివిధ ప్రాంతాల కళా సంప్రదాయాలు తిరుమలలో ఒకే వేదికపై కొలువుదీరడంతో భక్తి, సంగీతం, నృత్యం, జానపద కళల అద్భుత సమ్మేళనం ఆవిష్కృతమైంది. శ్రీవారి దివ్యసన్నిధిలో దేశం నలుమూలల కళా వైభవం వెల్లివిరియడంతో చిన్నశేష వాహనసేవ మరింత శోభాయమానంగా మారింది.

## తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





**తిరుమల కదిలించే వార్త 16 సెప్టెంబర్**





తిరుమలలో రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం భక్తులకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు అందించే లక్ష్యంతో టీటీడీ చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలను ప్రారంభించారు. ఇందులో తిరుమల హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, దుర్లభ దర్శన్ వీఆర్ అనుభవం, ఎలక్ట్రిక్ బస్సులు, శ్రీ వేంకటేశ్వర మ్యూజియం, నందకం యాప్, భక్తులకు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం కార్యక్రమాలు ఉన్నాయి. తిరుమల హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ వైకుంఠం క్యూ కాంప్లెక్స్--1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన తిరుమల హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సద్ ఈ ధ్యాన కార్యక్రమాలను వైకుంఠం క్యూ కాంప్లెక్స్--1, 2లో వేచి ఉండే భక్తులకు ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. ఇదే కేంద్రాన్ని టీటీడీ ఉద్యోగుల శిక్షణకు కూడా వినియోగించనున్నారు. 'దుర్లభ దర్శన్' -- వీఆర్‌లో శ్రీవారి విశిష్ట సేవల అనుభూతి హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో భాగంగా ఏర్పాటు చేసిన 'దుర్లభ దర్శన్' వర్చువల్ రియాలిటీ అనుభవాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అత్యాధునిక వీఆర్ హెడ్‌సెట్ ద్వారా 13 నిమిషాల 3డి, 360 డిగ్రీల వర్చువల్ రియాలిటీ చిత్రాన్ని భక్తులు వీక్షించవచ్చు.32 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం తిరుమలలో భక్తుల ఉచిత రవాణా సౌకర్యాలను మరింత విస్తరించేందుకు విరాళంగా అందిన 32 ఎలక్ట్రిక్ బస్సులను 'శ్రీవారి ధర్మరథాలు'గా ముఖ్యమంత్రి ప్రారంభించారు.సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు అంతస్తుల్లో 14 ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేసి, 8,000కు పైగా అరుదైన ప్రదర్శన వస్తువులను అందుబాటులో ఉంచారు. హోలోగ్రాఫిక్ డిస్‌ప్లేలు, 360 డిగ్రీల సౌండ్, ఇంటరాక్టివ్ డిజిటల్ డిస్‌ప్లేలు, డిజిటల్ ఆర్కైవ్స్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించారు. ఈ కార్యక్రమంలో టీసీఎస్ సీఈఓఎండీ శ్రీ కె. కృతివాసన్, ప్రెసిడెంట్ శ్రీ వి. రాజన్న, ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రీ ఎ. భీమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు రూ.2 లక్షల ఉచిత జీవిత బీమా – ఎల్ఐసీతో టీటీడీ వినూత్న పథకం శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు తిరుమలలో బస సమయంలో రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించే గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఎల్ఐసీ ఆఫ్ ఇండియా గ్రూప్ టర్మ్ ఈజ్ ప్లాన్ ద్వారా భక్తులు, శ్రీవారి సేవకులకు నాలుగు రోజుల వరకు బీమా రక్షణ ఉంటుంది.వీటిలో 98.2 శాతం సమస్యలను నిర్దేశిత సమయంలోనే పరిష్కరించడం విశేషం. సమస్య నిర్ణీత సమయంలో పరిష్కారం కాకపోతే సంబంధిత ఉన్నతాధికారికి ఆటోమేటిక్‌గా ఎస్కలేట్ అయ్యేలా ఈ వ్యవస్థను రూపొందించారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రివర్యులతో రాష్ట్ర మంత్రులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్య ప్రసాద్ తదితరులు ఉన్నారు. టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, పలువురు పాలక మండలి సభ్యులు, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈఓ డాక్టర్ ఎ. శరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు వివిధ సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్ఓ డాక్టర్ పి.యుగంధర్ కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు





**పులివెందుల కడవ కదిలించే వార్త సెప్టెంబర్ 16**

?పులివెందుల: వైఎస్సార్ కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఖాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని డీఎంహెచ్ఓ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులివెందుల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్దయ్య మాట్లాడుతూలి. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో మరియు వైద్య ఆరోగ్య శాఖను సమర్థవంతంగా ముందుకు నడిపించడంలో డాక్టర్ పి.యుగంధర్ సార్ విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. భగవంతుని ఆశీస్సులతో వారు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లి, ఇలాంటి ప్రజాసేవ మరెన్నో సంవత్సరాలు కొనసాగించాలని సిద్దయ్య ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో సీనియర్ నరేష్ తో పాటు పలువురు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వెలిగల్లు ద్వారా పాపాగ్ని కాలువకు నీటిని తరలించండి





**-ఎంపీ అవినాష్ రెడ్డికి చక్రాయపేట మండల ప్రజల విజ్ఞప్తి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 16**

వెలిగల్లు ద్వారా పాపాగ్ని కాలువకు నీటిని తరలించి మండల ప్రజల మంచినీటి అవసరాలను తీర్చాలని చక్రాయపేట మండల నాయకులు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం పులివెందుల పర్యటనలో భాగంగా డాక్టర్ వైయస్ సత్యానందరెడ్డి పార్థివ దేహానికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి తో కలిసి నివాళులర్పించారు. అనంతరం తన నివాసం దగ్గరకు వచ్చిన కార్యకర్తలు మరియు ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వాటిలో భాగంగా చక్రాయపేట మండలానికి సంబందించిన పలు గ్రామాల ప్రజలు ఎంపీని కలసి వెలిగల్లు ద్వారా పాపగ్ని కాలువకు నీళ్లు వదిలితే త్రాగు నీటి సమస్య తీవ్రత తగ్గుతుంది అన్న విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకురాగా ఎంపీ అవినాష్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి జజూా నీటిపారుదల శాఖకి తన లేక పంపి త్రాగు నీటి సమస్య తీరాలి అంటే వెలిగల్లు ద్వారా పాపగ్ని కి నీటి విడుదల అత్యవసరంగా వదలాలని అలాగే అక్రమ ఇసుక తరలించి పాపగ్ని లో పూర్తిగా నీరు అడుగంటిపోయిన విషయాన్ని లేక ద్వారా జిల్లా కలెక్టర్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా చింత శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

**కడప సెప్టెంబర్ 16 కదిలించే వార్త**

కడప నగరంలోని 14 వ డివిజన్ రత్న సభాపతి వీధిలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా బుధవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నదాన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చింత శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా వినాయక చవితి పర్వదిన వేడుకలను గత 28 సంవత్సరాలుగా స్థానిక ప్రజలు అందరూ కలిసిమెలిసి ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషం దాయకమని కొనియాడారు. ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దాదాపు మూడు వేల మందికి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం నా పూర్వజన్మ సుకృతమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ తాళ్లపాక బాల ఆచారి, గోరంట్ల మురళి, శ్రీరామ్ సుబ్బారెడ్డి, ధనంజయ్, ఐరన్ మార్ట్ శ్రీనివాసులు, గురువిరెడ్డి, ఈశ్వర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ దరఖాస్తులకు 15 రోజుల గడువు ఇవ్వాలి

**-కడప నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్**

**కడప సెప్టెంబర్ 16 కదిలించే వార్త**



కొత్త పెన్షన్ల దరఖాస్తులకు రెండు రోజుల గడువు సరిపోదని, కనీసం 15 రోజులు అవకాశం కల్పించాలని కడప నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్ డిమాండ్ చేశారు. నగర కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికేట్ కోసం 365 రోజుల ఆన్‌లైన్ అవకాశం కల్పించాలని, ఒంటరి మహిళలకు 35 ఏళ్ల నుంచే పెన్షన్ ఇవ్వాలని, వితంతువులకు కుటుంబ విభజనతో సంబంధం లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. 30 వేల పెన్షన్ల కోటాను పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు సౌదాగర్ సాదిక్, అంజన్ కుమార్, డివిజన్ ఇంచార్జిలు షేక్ అన్వర్, మహబూబ్ బాషా, సయ్యద్ అన్వర్, గఫార్, మురాద్ భాష, హమీద ఖాసమ్, షేక్ సాదిక్, సుబ్రహ్మణ్యం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వై.వి.యూ. నూతన రెక్టార్, రిజిస్ట్రార్‌లకు ఘనంగా సన్మానం.

**-ప్రైవేట్ డిగ్రీ, బి.ఎడ్. కళాశాలల అసోసియేషన్ల నాయకులు**

**కడప సెప్టెంబర్ 16 కదిలించే వార్త**



యోగి వేమన యూనివర్సిటీ నూతన రెక్టార్‌గా ప్రొఫెసర్ ఏ.జి. దాము, రిజిస్ట్రార్‌గా ఎన్.సి. గంగిరెడ్డి నియమితులైన సందర్భంగా వై.వి.యూ. ప్రైవేట్ డిగ్రీ కాలేజీ అసోసియేషన్ మరియు బి.ఎడ్. కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానం చేశారు .ఈ సందర్భంగా యాజమాన్యంతో నూతన రెక్టార్ ప్రొఫెసర్ ఏ.జి. దాము మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల విద్యా ప్రమాణాలు, అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి యూనివర్సిటీ అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే, నిబంధనల పరిధిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.రిజిస్ట్రార్ ఎన్.సి. గంగిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలు అకాడమిక్ మరియు అడ్మినిస్ట్రేటివ్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, విద్యా పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. విజయ్ కుమార్, సెక్రటరీ జి. శీను, కళాశాలల కరెస్పాండెంట్లు పోలా రమణ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాఘవ, సంజీవ, ప్రవీణ్, బాల్ రెడ్డి, నితీష్, భరత్, నారాయణ వర్మ, రవి శేఖర్ రెడ్డి తదితరులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా ప్రేమాలయ ఆశ్రమంలో అన్నదానం

**కడప సెప్టెంబర్ 16 కదిలించే వార్త**

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ జన్మదిన సందర్భముగా శ్రీమతి షిండే శోభా భాయి ఆధ్వర్యంలో ప్రేమాలయ అనాథ ఆశ్రమంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, అనాథలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎల్లప్పుడూ ప్రజారోగ్యానికి, పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని కొనియాడారు. వారి జన్మదినాన్ని పురస్కరించుకుని అనాథ ఆశ్రమంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ పూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొని సత్యకుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ బాలకృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గోశాల కళ్యాణ్ రాజు, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ మోరే ప్రకాష్ రావు, జిల్లా జనత వారాధి కో కన్వీనర్ జీవిస్టీ లక్ష్మణరావు, ఓబులేసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# కమలాపురంలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన వేడుకలు..!!



**-మూడో రోజు సందడిగా గణనాథుడి నిమజ్జన ఊరేగింపు**

**-గణపతి బప్పా మోరియా అంటూ మారుమోగిన కమలాపురం...**

**కమలాపురం, కదిలించే వార్త సెప్టెంబర్ 16:**

కమలాపురం మండల పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మూడో రోజు గణనాథుడి నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో, సందడిగా జరుగుతున్నాయి. గణపతి బప్పా మోరియా అంటూ భక్తుల నినాదాలతో కమలాపురం మారుమోగింది. డప్పులు, మేళతాళాలు, బాణాసంచా, కోలాటాలతో పాటు రంగులు చల్లుకుంటూ యువత ఉత్సాహంగా పాల్గొంటోంది. గణపయ్య విగ్రహాలను భారీ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలిస్తున్నారు. కమలాపురం క్రాస్ రోడ్డు నుంచి ఏటూరు కుందూనది వైపు గణనాథుల విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా కమలాపురం ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.



## వినాయకుడి లడ్డూను రూ.55 వేలకు కైవసం చేసుకున్న పసల మమత

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 16**



పులివెందుల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో పసల ప్రతాప్ రెడ్డి సతీమణి పసల మమత రూ. 55 వేల ధరకు లడ్డూను దక్కించుకున్నారు. నాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న వినాయకుడి లడ్డూను వేలం పాట నిర్వహించారు. భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేలం పాటలో పసల మమత రూ. 55,000కు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని వేలం ద్వారా దక్కించుకోవడం భక్తులకు ఎంతో శుభప్రదంగా భావిస్తారని తెలిపారు. వేలం పాటలో పాల్గొన్న భక్తులు, నిర్వాహకులు పసల మమతను అభినందించారు.

## శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 వేల దేవాలయాల నిర్మాణం: సీఎం



**తిరుమల కదిలించే వార్త 16 సెప్టెంబర్**

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ఫస్ట్ ద్వారా 5 వేలు దేవాలయాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకొని వీటి నిర్వహణకు శ్రీవారి సేవకులు పెట్టుకుని అనుసంధానం చేస్తానని చెప్పారు ప్రస్తుతము 65 ఆలయాలు అనుసంధానంలో ఉన్నాయని చెప్పినారు

## గణేష్ ఉత్సవాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు

**-పూజల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఆర్.శీను.. విజేతలకు బహుమతుల ప్రదానం**



**వేంపల్లె సెప్టెంబరు 16 (కదిలించే వార్త):**

వేంపల్లె పట్టణంలోని పుల్లయ్య తోటలో గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులను తీర్చిదిద్దారు.గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఆర్.శీను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి దైవదర్శనం చేసుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మిగిలిన మహిళలకు కూడా ప్రోత్సాహక బహుమతులను అందించారు.అదేవిధంగా మూడు రోజులుగా గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పుల్లయ్య తోటలో సందడి నెలకొంది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజలు, మహిళల ముగ్గుల పోటీలు, అన్నదాన కార్యక్రమాలతో గణేష్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి.

## హంస వాహనంపై సరస్వతి అమ్మవారి అలంకారంలో శ్రీ మలయప్ప వీణ ధరించిన అవతారంలో దర్శనం



**తిరుమల కదిలించే వార్త**

**16 సెప్టెంబర్**



తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు సర స్వతి అమ్మవారి అలం కారంలో, వీణను ధరించి హంస వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. జ్ఞానా నికి ప్రతీకగా భావించే హంస వాహనంపై శ్రీవారి అలం కారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వాహనసేవ సందర్భంగా తిరుమాడ వీధులు భక్తజన సందోహంతో కిక్కిరి శాయి. మంగళ వాయిద్యాల నడుమ, వేదఘో షలు, భక్తుల గోవింద నామస్మరణతో తిరుమల గిరులు మార్మో గాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాబృందాలు ప్రదర్శించిన సంప్రదాయ కళారూపాలు వాహనసేవకు మరింత శోభను చేకూర్చి భక్తులను విశేషంగా అలరించాయి. పరమాత్మ తత్వాన్ని గ్రహించి, ఆత్మజ్ఞానాన్ని పొందిన మహనీయులను ఉపనిషత్తులు "పరమహంసలు"గా అభివర్ణిస్తాయి. ఈ నేపథ్యంలో భక్తుల్లోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి, వివేకజ్ఞానాన్ని ప్రసాదించి, ఆధ్యాత్మిక ఉన్నతికి చేర్చే సంకల్పానికి హంస వాహనసేవ ప్రతీకగా నిలుస్తుంది. ఈ వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు, ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వంకెల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు

-మసాపేట గాజుల జివిఎల్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు



కడప సెప్టెంబర్ 16 కదిలించే వార్త

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మసాపేట గాజుల జివిఎల్ యూత్ కమిటీ సభ్యులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. వంకెల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంకెల అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మసాపేట గాజుల జివిఎల్ యూత్ కమిటీ సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరిగాయి.

## జగ్గంపేట వైసీపీ ఆధ్వర్యంలో

-వెన్నుపోటు ప్రభుత్వం వెన్నుపోటు పాలనపై పోరు





జగ్గంపేట, సెప్టెంబర్ 16 (కదిలించే వార్త) :

జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "వెన్నుపోటు ప్రభుత్వం.. వెన్నుపోటు పాలనపై పోరు" కార్యక్రమాన్ని బుధవారం జగ్గంపేటలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పార్టీ నాయకులు,యువజన నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి తోట నరసింహం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. హామీల అమలుపై ప్రజల్లో ఆవేదన, అసంతృప్తి నెలకొన్నాయని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తోట నరసింహం విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడిపై గతంలో ఉన్న "వెన్నుపోటు" రాజకీయాల ప్రస్తావనను ప్రస్తావిస్తూ ఆయన విమర్శలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ విధానాలను వివరిస్తాయని తోట నరసింహం తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సర్పంచ్ తదితర స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున అభ్యర్థులను బరిలోకి దింపుతామని చెప్పారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు తోట శ్రీరాంజి,ఒమ్మి రఘురాం, రావుల గణేష్ రాజా, కరుటూరి వీర్రాజు, చలగల దొరబాబు, గొల్ల ఏడుకొండలు, నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు

-ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన



కాకినాడ,సెప్టెంబర్ 16 (కదిలించే వార్త)

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తప్పవని కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు,అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎం కిషోర్ కుమార్ సారథ్యంలో బుధవారం జగన్నాథపురంలోని ఆటో స్టాండ్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పెద్దలను 3+1 పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోరాదని సూచించారు. పాఠశాల విద్యార్థులను 6+1 పరిమితికి మించి తరలించకూడదని స్పష్టం చేశారు. ఆటో వెనుక భాగంలో,డ్రైవర్‌కు ఇరువైపులా ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ప్రయాణించరాదని తెలిపారు. డ్రైవర్‌కు కుడివైపు ఉన్న డోర్‌ను ఎల్లప్పుడూ మూసి ఉంచాలని,ఇరువైపులా వెనుక వీక్షణ అద్దాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని పోలీసులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే ఆటో డ్రైవర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 సీఐ ఎన్ రమేష్,టీఎస్ఐ సీహెచ్ బోసుబాబు,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో జిల్లా స్థాయి నైట్ వాలీబాల్ టోర్నమెంట్

-ప్రారంభించిన తుమ్మలపల్లి రమేష్





కిర్లంపూడి సెప్టెంబర్ 16 (కదిలించే వార్త) :

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రాపురం గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో యువసేన యూత్ నైట్ వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. తుమ్మలపల్లి రమేష్ స్వయంగా టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులను ప్రోత్సహించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతిగా రూ.15,000, ద్వితీయ బహుమతిగా రూ.10,000 నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను తుమ్మలపల్లి రమేష్ అందించనున్నారు. ఈ సందర్భంగా రమేష్ క్రీడాకారులను అభినందించి, క్రీడా పోటీలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు యువసేన యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు

## చాట పండు నరసింహారావు దంపతులు సి హెచ్ సి కి 60 లీటర్ల వాటర్ ఫ్రీజర్ వితరణ





-అభినందించిన ఆసుపత్రి సిబ్బంది,ఆసుపత్రి బాధ్య చైర్మన్ జంపాల నరసింహారెడ్డి.

కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 16

కమలాపురం నగర పంచాయతీలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్సీ)కి 60 లీటర్ల వాటర్ ఫ్రీజర్ ను నగర పంచాయతీలోని పొట్టిశ్రీరాములు వీధికి చెందిన వడ్లవ్యాపారి చాటకొండ నరసింహారావు దంపతులు బుధవారం బహుకరించారు. దాత లక్ష్మీనరసింహారావు తమ తండ్రి చాటకొండు రంగనాయకులు( సీఆర్పీ) జ్ఞాపకార్థం రూ.30వేలు విలువ చేసే వాటర్ ఫ్రీజర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ తాజుద్దీన్, బాధ్య వైద్యాధికారి శిరీష, వైద్యులు జస్వంత్, ఆసుపత్రి బాధ్య చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, సిబ్బంది దాత దంపతులను శాలువా, పూలమాలతో సన్మానించారు. సీఆర్ సే కుటుంబానికి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్,పోలీస్ ఉక్కుపాదం

- కృష్ణవరం టోల్‌గేట్ వద్ద 96 క్వింటాళ్ల బియ్యం పట్టివేత
- రెండు వాహనాలు సీజ్18.90 లక్షల విలువ
- సమన్వయంతో తనిఖీలు 6ఏ కేసు నమోదు

కిర్లంపూడి,సెప్టెంబర్ 16 (కదిలించే వార్త)





రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పోలీస్,విజిలెన్స్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టారు. కృష్ణవరం టోల్‌గేట్ వద్ద సోమవారం ఉదయం నిర్వహించిన తనిఖీల్లో రెండు వాహనాల్లో తరలిస్తున్న 96 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. అశోక్ లేలాండ్ బడా దోస్త్,బొలెరో వాహనాలను సీజ్ చేసి కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై 6ఏ కేసు నమోదు చేసి తదుపరి చర్యలకు సివిల్ సప్లైస్ అధికారులకు సరుకును అప్పగించేందుకు చర్యలు చేపట్టారు

● **రూ.18.90 లక్షల విలువైన బియ్యం,వాహనాలు సీజ్**

రాజమండ్రి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సోమవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో కృష్ణవరం టోల్‌గేట్ వద్ద తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా అడ్డతీగల నుంచి జగ్గంపేటకు, ఎర్రవరం నుంచి జగ్గంపేటపరిధిలోని పౌల్ట్రీ ఫార్మ్‌లు,ఫిష్‌ఫార్మ్‌లు,బ్రిక్ వర్కర్లకు బియ్యాన్ని తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన బియ్యం విలువ రూ.4.60 లక్షలు, వాహనాల విలువ రూ.14.30 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. మొత్తం రూ.18.90 లక్షల విలువైన బియ్యం,వాహనాలు సీజ్ చేసినట్లు వెల్లడించారు.

● **కేసు నమోదు.. తదుపరి చర్యలకు రంగం సిద్ధం**

అక్రమ రవాణాకు సంబంధించి 6ఏ కేసు నమోదు చేసిన అధికారులు, పట్టుబడిన బియ్యాన్ని సివిల్ సప్లైస్ అధికారులకు అప్పగించే ప్రక్రియ చేపట్టారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక ఉన్న మూలాలను గుర్తించడం,సరుకు ఎక్కడి నుంచి సేకరించారు,ఎవరికి తరలిస్తున్నారు అనే అంశాలపై విచారణకు అవకాశం ఉంది. గతంలో ఇలాంటి కేసుల్లో పట్టుబడిన వాహనాలు తిరిగి అక్రమ రవాణాకు వినియోగించబడుతున్నాయా? అనే అంశంపై కూడా సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

● **సమన్వయంతో తనిఖీలు**

రాజమండ్రి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ అవినాష్, కిర్లంపూడి ఎస్సై జి సతీష్‌కుమార్, ఏవో శ్రీరామ్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కళాజ్యోతి,ఎంఎస్‌వో నాగబాబు, వీఆర్‌వో అచ్యుతరావు,వీర్రాజుతో పాటు తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు. పోలీస్,విజిలెన్స్ అధికారులు సమన్వయంతో నిర్వహించిన ఈ దాడుల్లో భారీగా రేషన్ బియ్యం పట్టుబడటంతో అక్రమ రవాణాపై అధికారులు చేపడుతున్న చర్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## గండేపల్లి మండల టిడిపి విస్తృత సమావేశం

గండేపల్లి, సెప్టెంబర్ 16 (కదిలించే వార్త) :



గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోతుల మోహనరావు అధ్యక్షతన మండల స్థాయి విస్తృత సమావేశం గండేపల్లి మండల టిడిపి కార్యాలయంలో జరిగింది. సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించి పలు కీలక తీర్మానాలు ఆమోదించారు.

-ఆమోదించిన తీర్మానాలు:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీలు విజయభేరి మోగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తీర్మానించారు. ముఖ్యంగా పింఛన్లు ఆన్లైన్లో అప్లికేషన్లు స్వీకరిస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరు సచివాలయంలో నమోదు చేయించుకోవాలని అన్నారు. హౌసింగ్ లోన్లు, ఇళ్ల స్థలాల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు తక్షణమే అందించాలి., ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలి అని తీర్మానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమం అటు రాష్ట్రంలోనూ ఇటు నియోజకవర్గంలోనూ జోడెడ్ల బండిలా సాగుతున్నాయి. అమరావతి, పోలవరం, రోడ్లు, మౌలిక వసతులు, ఆర్థిక పెట్టుబడులు ఎలా అన్ని రకాలుగా రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్, యూనిట్ ఇంచార్జ్ ఇప్పర్ల సురేష్,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొల్లంరెడ్డి రామకృష్ణ, గండేపల్లి మండల తెలుగుదేశంపార్టీ యువత అధ్యక్షుడు సుంకవిల్లి రమేష్, రామయ్యపాలెం గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మైలవరపు శ్రీనివాస్, కంటిపూడి రామయ్య, వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న చిటికెల కన్నబాబు ముంగర విష్ణుమూర్తి ఉండవిల్లి రాధాకృష్ణ, వెంపాటి రాంబాబు, మాచిన బాబురావు, నాలం వీరబాబు, దార కాటయ్య, గరిగిపాటి రమణ, గుర్రం శేఖర్, పైల రమణ, గునిపెల్లి వీరబాబు, పెనుగాడి నాగరాజు, యాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో సీఎం.అర్.ఎఫ్ చెక్కులు అందజేసిన జ్యోతుల నవీన్







గండేపల్లి సెప్టెంబర్ 16 (కదిలించే వార్త)

గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన సత్తి దుర్గా శ్రీనివాస్, పిల్లి గోవిందు, రామకుర్తి రాజమ్మలకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 1,28,000 రూపాయల చెక్కుల ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు,జగ్గంపేట అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ శనివారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో పేదవాడికి వైద్యం భారం కాకూడదనే లక్ష్యంతో పని చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన సీఎం సహాయనిధికి కూటమి ప్రభుత్వం మళ్ళీ ప్రాణం పోసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తక్షణ సాయం అందేలా చేస్తున్నామని తెలిపారు. ఉప్పలపాడు గ్రామంలో ముగ్గురు అనారోగ్యంతో దరఖాస్తు చేయగానే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో వెంటనే చెక్కు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. అనంతరం గ్రామంలో వినాయక మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నవీన్.ఇంటి వద్దకే వచ్చి సహాయం అందించడం పట్ల లబ్ధిదారుల కుటుంబాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నెహ్రూ, జ్యోతుల నవీన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల భాస్కరరావు, అడబాల రామాం జనేయు లు,జీను మణి బాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండ బాబు, జాస్తి వసంత్, బుర్రి సత్తిబాబు, రేఖ బుల్లి రాజు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, చెవా నరసింహ మూర్తి, అడబాల సత్తిబాబు, మండల బిజెపి అధ్యక్షుడు తోలాటి వెంకన్న, ఉప్పలపాడు జనసేన అధ్యక్షుడు తవటం నాగేంద్ర, తిరణాల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 52 ఏళ్ల అరుణోదయలో విమలక్క ప్రస్థానం.

-ప్రజాకళా జాతరలో పాల్గొనండి. ప్రజాసంఘాలు పిలుపు.

జగ్గంపేట సెప్టెంబర్ 16 (కదిలించే వార్త)

52 ఏళ్ల అరుణోదయలో 50 ఏళ్ల విమలక్క ప్రస్థానం, 50 గంటల పాటు ఏకధాటిగా పాట-ఆట- మాట లతో సాగే ప్రజాకళా జాతరలో ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని, సెప్టెంబర్ 26, 27, 28 తేదీలలో ఆర్టీసీ కల్యాణమండపం, బాగ్ లింగంపల్లి,హైదరాబాదులో జరిగే ప్రజాకళా జాతరను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం నాడు కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో (ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం-ఏఐఎఫ్టి యు- పి డి ఎస్ యు (వి)- పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి ) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రల ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 1960- 70ల కల్లోల దశబ్దంలో నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ విప్లవోద్యమాలు అరుణోదయ ఏర్పాటుకు ప్రేరణనిచ్చాయని,సహజంగానే విప్లవ ఉద్యమాలు విప్లవకవులను, కళాకారులను సృష్టించుకుంటాయి. కానీ అలాంటి విప్లవ ప్రజా సాంస్కృతిక ఉద్యమాల్లో చివరికంటా నిలబడే వాళ్ళు అరుదుగా ఉంటారు. అలాంటి అరుదైన వ్యక్తుల్లో విమలక్క ఒక్కరు. తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కామ్రేడ్ బంద్రు నరసింహులు పోరాట వారసత్వాన్ని ఆమె అందుకున్నారు. ఎనిమిది పదులు దాటి కనుమూసిన తల్లి బంద్రు నరసమ్మ, కాయ కష్టాన్ని,ఆత్మీయ ప్రేమలను ఉనికి పుచ్చుకున్నారు. విప్లవ కార్యకర్త,కవి, కామ్రేడ్ మిత్ర జీవిత సహచర్యం ఆమె విప్లవ ప్రజాకళా జీవితానికి తోడైందని, వందలాదిమంది అమరుల త్యాగాలు ఆమెను ఆగిపోకుండా వెన్ను తట్టి ముందుకు నడిపించాయని కర్నాకుల అన్నారు. ఇంటి ముందు బతుకమ్మ ఆట-పాటలు, బాల్యం నుండి ఆమెను గాఢంగా ప్రభావితం చేశాయని ఆయన అన్నారు. 50 ఏళ్ల కాలంలో విమలక్క పాడిన పాటలన్నీ పాడుతూ, ఆమెతో గొంతు కలుపుదాం! తద్వారా ప్రజా ఉద్యమాలతో మమేకమవుదాం! విమలక్క ఆడిన ఆటలకు పాదం కలుపుదాం! తద్వారా ప్రజా ఉద్యమాల సాంస్కృతిక సారదులుగా నిలబడుదాం! విమలక్కనే కాదు మొత్తం తెలుగు సమాజాన్ని,భారతదేశాన్ని ఉర్రుతలూగించిన జానపద సంపదతో, లెక్కలేనన్ని కళారూపాలతో, మమేకమవుతూ, ఈనెల 26,27,28 తేదీల్లో 50 గంటల పాటు హైదరాబాదులో జరిగే ప్రజాకళా జాతరలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థి, మేధావులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కె.రామలింగేశ్వర రావు, పి డి ఎస్ యు (వి)రాష్ట్ర కార్యదర్శి కే. సతీష్, రంగవల్లి నగర్ ప్రజలు జాను, సూరిబాబు, లక్ష్మణ్ రావు, రమేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా "ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం "




**జగ్గంపేట సెప్టెంబర్ 16 (కదిలించే వార్త)**

జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు ఆధ్వర్యంలో, రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు డా.జి. సత్యనారాయణ అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి.ఆర్. ప్రభుత్వ కళాశాల (అటానమస్), కాకినాడలో సీనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్న శ్రీ వి. మల్లికార్జున శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు.కార్యక్రమంలో ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు మాట్లాడుతూ ఓజోన్ పొర ప్రాముఖ్యతను, భూమిపై జీవరాశుల రక్షణలో ఓజోన్ పొర పోషించే కీలక పాత్రను వివరించారు. ఓజోన్ పొర క్షీణతకు కారణమయ్యే అంశాలపై అవగాహన కల్పిస్తూ, ఓజోన్ పొరను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ చర్యలను చేపట్టాలని సూచించారు.అనంతరం ముఖ్య అతిథి వి. మల్లికార్జున శర్మ ఓజోన్ దినోత్సవం యొక్క ప్రాధాన్యతను, ఈ సంవత్సరం ఓజోన్ దినోత్సవం సందర్భంగా పాటించాల్సిన థీమ్ను వివరించారు. ఓజోన్ పొరను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ మరియు వాతావరణ మార్పులపై తమ అభిప్రాయాలను ప్రసంగాల ద్వారా వ్యక్తం చేశారు.కార్యక్రమం ముగింపులో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు విద్యార్థులు మరియు కళాశాల సిబ్బందితో "ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిస్తాము" అనే ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన తెలిపారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు.

## శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని కృష్ణుని ఆలయం వద్ద అన్నదానం




**జగ్గంపేట సెప్టెంబర్ 16 (కదిలించే వార్త)**

జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామంలో శ్రీకృష్ణ జయంతి పురస్కరించుకొని యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు భారీ సంఖ్యలో అన్న ప్రసాద వితరణ జరుగుతుందని అన్నారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణుని ఆలయం దగ్గర జరిగే ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలు నుండి భక్తులు,భారీ సంఖ్యలో వస్తారని అలాగే వచ్చిన వారికి కమిటీ ఆధ్వర్యంలో తగిన సౌకర్యాలు,జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేశారు.అలాగే ప్రతి సంవత్సరములానే కమిటీ పెద్దలు పర్యవేక్షణలో యూత్ కూడా ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణుని జయంతి మొదటి రోజు నుండి చివరగా స్వామివారి అన్నదాన(అన్న ప్రసాద వితరణ) కార్యక్రమం జరిగేంతవరకు ఎంతో క్రమశిక్షణతో పెద్దలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని యాదవ సంఘం కమిటీ పెద్దలు తెలియజేశారు.శ్రీ స్వామి వివేకానంద స్కూల్ అధినేత ఒమ్మి రఘురాం మాట్లాడుతూ యాదవులు అంటే ఎటువంటి కల్మషం లేని వ్యక్తులని, తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మొదటి దర్శనం యాదవులకే కల్పించారని, అలాగే ఈ ఊర్లో యాదవులలో సర్వసులు చేసిన వ్యక్తులు ఉన్నారని, యువత బాగా చదువుకోవాలని, గొప్ప గొప్ప ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన కోరారు

## స్థానిక ఎన్నికలకు టీడీపీ శ్రేణులు సమర సన్నద్ధం కావాలి

-ప్రతి క్లస్టర్, యూనిట్‌లో పటిష్ట సమన్వయంతో ముందుకు సాగాలి

-సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి..

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సమర సన్నద్ధం కావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీ నాయకులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, క్షేత్రస్థాయి సమన్వయం, నాయకులు--కార్యకర్తల మధ్య అనుసంధానం, ప్రజలతో మమేకం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకమైనవి. ప్రతి క్లస్టర్, ప్రతి యూనిట్, బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో సహకరించాలని సూచించారు. అనంతపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.

**-పింఛన్ దరఖాస్తులకు మరో రెండు రోజుల అవకాశం**

అర్హులైన పింఛన్ లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరో రెండు రోజుల సమయం కల్పించిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా టీడీపీ నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని సూచించారు. అర్హత ఉన్న ఒక్క లబ్ధిదారుడు కూడా అవకాశం కోల్పోకూడదని, తమ పరిధిలోని ప్రజలకు పింఛన్ దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించి, అవసరమైన సహకారం అందించాలి. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలకు తెలియజేయడంలో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## దేశంలోని అన్ని కోర్టుల తీర్పులను, వెబ్సైట్లలలో దేశ అధికార భాష హిందీ మరియు సంబంధిత రాష్ట్రాల అధికార భాషలను ఉపయోగించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె. సూర్యకాంత్కు విన్నవించిన కేంద్ర ప్రభుత్వ సహకార, భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడు, హిందీ సేవాసదజన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎన్. గైబువల్లి



**హైదరాబాద్, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నందు దేశంలోని అన్ని హైకోర్టులు, జిల్లా కోర్టులు, సివిల్, క్రిమినల్ కోర్టులు మరియు వివిధరకాల కోర్టులలో కేసుల సంబంధించిన తీర్పులు మరియు కోర్టు వెబ్సైట్లలలో ఇంగ్లీష్ పాటు దేశ అధికార భాష హిందీ దేశంలోని ఆయా రాష్ట్రాల అధికార భాషలను ఉపయోగించే విధంగా దేశంలోని అన్ని రకాల కోర్టులకు ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వ సహకార మరియు భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడు, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మరియు హిందీ ప్రచారసభ జనరల్ సెక్రటరి ఎస్.గైబువల్లి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ సూర్యకాంత్ గారికి ఈమెయిల్ మరియు పోస్ట్ ద్వార వినతిపత్రం పంపించడంతో పాటు పత్రికాముఖంగా విన్నవించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుచూ కోర్టు కేసులకు సంబంధించిన తీర్పులు, వెబ్సైట్స్‌లో దేశ అధికార భాష హిందీ మరియు ఆయా ఆయా రాష్ట్రాలలోని అధికార భాషలను ఉపయోగించడం వలన భారతదేశంలోని అన్న వర్గాలలోని ప్రజలకు మరియు సామాన్యులకు కూడ న్యాయ వ్యవస్థ మీద అవగాహనతోపాటు అర్థం చేసుకొనే అవకాశం కల్పించినట్లవుతుందని తెలిపారు. న్యాయవ్యవస్థ మీద నమ్మకం పెంపొందించడానికి ఇది ఒక మార్గమని తెలిపారు. కావున భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగారు దేశంలోని అన్ని కోర్టులకు సంబంధించిన అధికారులకు దేశ అధికార భాష హిందీ మరియు ఆయా ఆయా ప్రాంతాల సంబంధించిన రాష్ట్రాల అధికార భాషలను న్యాయవ్యవస్థలో అమలు అయ్యేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని విన్నవించడం జరిగినది.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి అనంతపురం జిల్లాలో సేవా కార్యక్రమాలు




-అన్నదానం, వస్త్రదానం, క్షవర సేవలు.. ప్రజల మధ్య సేవా కార్యక్రమాలు చేపట్టిన బీజేపీ శ్రేణులు

**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16:--**

ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఆయన కార్యాలయ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్నదానం, వస్త్రదానం, క్షవర సేవలు వంటి కార్యక్రమాలను చేపట్టారు. తాడిమర్రి మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు రామ్మోహన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి, శ్రీనివాసులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామస్తులకు చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులు, ప్రజలకు భోజనం అందించారు. అలాగే ధర్మవరం పట్టణంలోని అన్న క్యాంటీన్-1, అన్న క్యాంటీన్-2 వద్ద కూడా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు భోజనం అందించారు. ధర్మవరం పట్టణంలో బీజేపీ కార్యకర్త కడియాల నారాయణస్వామి ఆధ్వర్యంలో కూడా సేవా కార్యక్రమాలు చేపట్టారు. కొత్తపేటలోని శ్రీ శిరిడీ సాయిబాబా మందిర ప్రాంగణంలో సుమారు 100 మందికి ఉచితంగా



దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా అనాథలు, వృద్ధులకు ఉచితంగా క్షవర సేవలు నిర్వహించారు. కటింగ్, షేవింగ్ వంటి సేవలను ఉచితంగా అందించి వారి పట్ల మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజంలోని వివిధ వర్గాలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు ... ప్రశాంతంగా కొనసాగుతోన్న శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు




**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

జిల్లా వ్యాప్తంగా ఈరోజు చాలా ప్రాంతాలలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు. సుమారు 3 వేలకు పైగా గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో ముగిసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేశారు. ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన చెరువులు, కాలువల వద్ద రెస్క్యూ టీమ్‌లు, ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. శోభాయాత్ర సాగే మార్గాల్లో సిసిటీవీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తుగా వాహనాల మళ్లింపు చర్యలు చేపట్టారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలను పాటిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించేలా చర్యలు తీసుకున్నారు.

## అర్బన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

-కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణి శ్రీ లక్ష్మీ, ఎమ్మెల్సీ రమాదేవి

-కోలాహలంగా సాగిన ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం



**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా, కోలాహల వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కుమార్తె దగ్గుపాటి అశ్రిత, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు, కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం వినాయక విగ్రహాన్ని ఊరేగింపు వాహనంలో ఉంచారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఊరేగింపుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ, డప్పులు వాయిస్తూ నృత్యాలు చేసుకుంటూ ముందుకు సాగారు. బళ్లారి బైపాస్ మీదుగా భారీ పెన్నహోబిలం వద్దకు చేరుకుని వినాయక నిమజ్జనాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. ఈ వేడుకలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా జనసేన...

-ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్...




**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

ప్రమాదవశాత్తు మృతి చెందిన కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన కార్యకర్త శ్రీ అరుణ్ కుమార్ రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ చెక్ పంపిన జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్... బ్రహ్మసముద్రం మండలం, ఎరాడికెర గ్రామం వెళ్లి కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్... శ్రీ అరుణ్ కుమార్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శ్రీ టి.సి.వరుణ్, జనసేన నాయకులు... బాధిత కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది... ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చిన శ్రీ టి.సి.వరుణ్, కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ బాల్యం రాజేష్... ఈ కార్యక్రమంలో వివిధ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ రాప్తాడు పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

-ఈనెల 22న రాప్తాడుకు రానున్న మంత్రి నారా లోకేష్

-టిడిపి నాయకులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**




ఐటి విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పర్యటనకు రాప్తాడు మండల కేంద్రంలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈనెల 22వ తేదీన మంత్రి నారా లోకేష్ రాప్తాడులో పర్యటించనున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుతో పాటు మాజీ మంత్రి పరిటాల రవి కాంస్య విగ్రహాలను రాప్తాడులో ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహాలను ఆవిష్కరించేందుకు ఆయన 22వ తేదీన రాప్తాడుకు రాన్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిటాల సునీత స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సునీత సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాప్తాడుకు రానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఒక కొత్త ఉత్సాహం కనిపిస్తోందన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ తో పాటు పరిటాల రవి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నామని ఇన్ని రోజులకు ఆ కల నెరవేరబోతోందని అన్నారు. ఈ విగ్రహాల ఆవిష్కరణకు మంత్రి నారా లోకేష్ రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ పర్యటనకు సంబంధించి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

కదిలించే వార్త



# పట్టణ ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం దిశగా మంత్రి సత్యకుమార్ చొరవ







- హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు తిక్కస్వామి నగర్‌లో మున్సిపల్ స్థల పరిశీలన
- పజల సౌకర్యమే ప్రాధాన్యం.. హిందూ స్మశాన వాటికకు అనువైన స్థలంపై మంత్రి సత్యకుమార్ పరిశీలన
- ప్రతిపాదనలు సిద్ధం చేసి డీఎంఏకు పంపాలని మున్సిపల్ కమిషనర్‌కు మంత్రి ఆదేశం
- "గతంలో పరిశీలించిన స్థలం ప్రజలకు అనుకూలంగా లేదు.. అందుకే ప్రత్యామ్నాయంగా తిక్కస్వామి నగర్‌లో స్థలాన్ని పరిశీలించాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- "ధర్మవరం ప్రజలకు ఇబ్బందులు లేకుండా హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలన్నదే మా ఉద్దేశం -- మంత్రి సత్యకుమార్ యాదవ్"
- "ప్రజలకు అందుబాటు, రాకపోకలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని స్మశాన వాటికకు స్థలాన్ని పరిశీలించాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్"

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16:--

ధర్మవరం పట్టణంలో హిందూ స్మశాన వాటికకు స్థల కొరత కారణంగా ప్రజలు శవసంస్కారాల సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా బుధవారం ధర్మవరం పట్టణంలోని తిక్కస్వామి నగర్ వద్ద ధర్మవరం మున్సిపల్ ఐడీఎస్ఎంటీ పరిధిలో ఉన్న స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలించారు. హిందూ స్మశాన వాటికకు తగిన స్థలం లేకపోవడంతో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గతంలో మలినేనిపల్లి ప్రాంతంలోని డంప్‌యార్డ్ వద్ద స్మశాన వాటిక ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టారు. అయితే పట్టణ ప్రజల రాకపోకలకు దూరంగా ఉండటం, ప్రజలకు అవసరమైన అందుబాటు మరియు సౌకర్యాల పరంగా అనుకూలంగా ఉండకపోవచ్చనే అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే పట్టణ ప్రజలకు మరింత అందుబాటులో ఉండే ప్రాంతంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అవకాశం ఉన్న స్థలంగా తిక్కస్వామి నగర్ వద్ద ఉన్న మున్సిపల్ ఐడీఎస్ఎంటీ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. స్థల విస్తీర్ణం, రాకపోకలకు అనుకూలత, భవిష్యత్ అవసరాలు, స్మశాన వాటిక ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఉన్న అవకాశాలను మంత్రి పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలను సమగ్రంగా సిద్ధం చేసి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డీఎంఏ) వారికి పంపించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని, అవసరమైన అనుమతులు మరియు తదుపరి చర్యలను వేగవంతం చేసి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రజలకు అత్యంత అవసరమైన మౌలిక సదుపాయాల్లో భాగంగా హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో శవసంస్కారాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ స్థల పరిశీలన చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. గతంలో పరిశీలించిన స్థలంలోని ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరో చూపుతున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు














- మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు
- మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూటమి శ్రేణులు
- ధర్మవరం నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి, రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాల కోసం పరమశివుడిని ప్రార్థించిన మంత్రి సత్యకుమార్ యాదవ్.

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16:--

ధర్మవరం పట్టణంలోని శివానగర్‌లో వెలసిన శివాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి చేరుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రజలకు ఎల్లప్పుడూ మంచి జరగాలని, ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పరమశివుడిని ప్రార్థించారు. అనంతరం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉమ్మడి అనంతపురం జిల్లా మరియు ధర్మవరం నియోజకవర్గ అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు తమ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్డీఏ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తలకు మంత్రి స్వయంగా భోజనం వడ్డించారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జన్మదిన వేడుకలను ప్రజల మధ్య నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని భోజనం వడ్డించడం ద్వారా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలతో తనకున్న అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎన్డీఏ కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌కు హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్









-అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

-అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 విజేతగా డ్రాగన్ XI

-విజేత, రన్నరప్ జట్లకు బహుమతులు అందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

-క్రీడాస్ఫూర్తితో యువత ముందుకు సాగాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్

-యువతలో క్రమశిక్షణ, పట్టుదల పెంచేది క్రీడలే -- మంత్రి సత్యకుమార్ యాదవ్

-క్రీడల్లో రాణించే యువతకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16:--

భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి గారి స్మారకార్థం, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని ఆర్డీటీ మైదానంలో నిర్వహిస్తున్న అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 ఫైనల్ మ్యాచ్ బుధవారం ఉత్కంఠభరితంగా జరిగింది. ఆగస్టు 20వ తేదీ నుంచి కొనసాగిన ఈ టోర్నమెంట్ ఫైనల్ పోరును రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని వీక్షించారు. ఫైనల్ మ్యాచ్‌లో డ్రాగన్ శ×, పెనుకొండ జట్లు తలపడగా.. ఇరు జట్ల ఆటగాళ్లు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. తొలుత బ్యాటింగ్ చేసిన డ్రాగన్ శ× జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 239 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన పెనుకొండ జట్టు 15 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. దీంతో డ్రాగన్ శ× జట్టు 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టోర్నమెంట్ సీజన్-3 విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేత డ్రాగన్ శ× జట్టుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.1 లక్ష నగదు బహుమతితో పాటు విజేత ట్రోఫీని అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన పెనుకొండ జట్టుకు రూ.50 వేల నగదు బహుమతితో పాటు రన్నరప్ ట్రోఫీని అందించారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన డ్రాగన్ శ× ఆటగాడు ఎం. ప్రశాంత్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, పెనుకొండ జట్టు ఆటగాడు ఆసిఫ్ అన్వర్ ఉత్తమ బౌలర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... క్రీడలు కేవలం శారీరక దారుఢ్యానికే పరిమితం కాకుండా యువతలో క్రమశిక్షణ, పట్టుదల, సమయస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా క్రీడాకారుల్లో సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తెలిపారు. మైదానంలో ప్రతి మ్యాచ్ ఒక కొత్త అనుభవాన్ని, ప్రతి ఓటమి ఒక పాఠాన్ని, ప్రతి విజయం మరింత ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలనే స్ఫూర్తిని అందిస్తుందని అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లోని యువత తమ ప్రతిభను గుర్తించి క్రీడల్లో ముందుకు సాగాలని, క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి గారి స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారిలో ఐక్యత, స్నేహభావం, పోటీతత్వాన్ని పెంచేందుకు దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమం ద్వారా యువతలో ఆరోగ్యం, క్రీడలు, సామాజిక బాధ్యతల పట్ల అవగాహన పెరగడం అభినందనీయమన్నారు. టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన డ్రాగన్ శ× జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన పెనుకొండ జట్టుకు మంత్రి అభినందనలు తెలిపారు. ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన చేసిన ఎం. ప్రశాంత్, ఉత్తమ బౌలర్‌గా నిలిచిన ఆసిఫ్ అన్వర్‌తో పాటు టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని అభినందించారు. గెలుపు కంటే క్రీడాస్ఫూర్తితో పోటీలో పాల్గొనడం ముఖ్యమని, నిరంతర సాధనతో ప్రతి క్రీడాకారుడు తన లక్ష్యాలను సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, బీజేపీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ కునిగిరి నీలకంత, క్రీడాకారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం

-2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం -- 12 విభాగాల్లో పురస్కారాలు

-రూ.2 లక్షల నుంచి రూ.1 లక్ష వరకు నగదు పురస్కారాలు -- సెప్టెంబరు 28లోగా దరఖాస్తులు

-రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్

విజయవాడ, కదిలించే వార్త, సెప్టెంబరు 16 :

జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 సెప్టెంబరు 28వ తేదీ సాయంత్రం 5.00 గంటల్లోగా కింది చిరునామాకు పంపించాలని ఆయన సూచించారు. డైరెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ, 2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ -- 520013.

-కమిటీ విచక్షణాధికారంతో ఎంపిక చేసే పురస్కారాలు

కింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించకుండా, ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది. 1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం 2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు 3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డు దరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు 1. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.2 లక్షలు అర్హతలు: జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. 2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు. - భాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు - ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు- మద్దూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు ఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. 3. సావిత్రిబాయి ఫూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు:"రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. 4. ఉత్తమ కార్టూనిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. 5. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు. 6. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. . ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు విధానం -- ముఖ్య నిబంధనలు జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తుతో పాటు కనీసం 5 వ్యాసాలు, వార్తా కథనాలు, ఫొటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి. అవి 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) ప్రచురితమైనవి/ప్రసారమైనవి అయి ఉండాలి. వ్యాసాలు, వార్తా కథనాలు తదితర అర్టికల్స్‌ను ఫొటోకాపీల రూపంలో కూడా దాఖలు చేయవచ్చు. అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు. ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావించినట్లయితే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం ఎంపిక కమిటీకి ఉంటుంది. ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో వీక్షించవచ్చు: (https:// media relations .ap.gov.in/media)



కె.ఎస్.విశ్వనాధన్ .... డైరెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఏపీ

# జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉమ్మడిగా కృషి చేయాలి..











-కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో సజావుగా అమలు చేయాలి

-పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

-జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :

- జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉమ్మడిగా కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో సక్రమంగా, మరింత బాగా అమలు చేయాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలోని డిపిఆర్సి సమావేశ మందిరంలో దిశ (జిల్లా అభివృద్ధి సమన్వయ ఊ పర్యవేక్షణ కమిటీ) సమావేశాన్ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఆయా శాఖల జిల్లా అధికారులు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. - ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు మరియు జిల్లా అధికారులు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. జిల్లాలోని ప్రధాన సమస్యలను గుర్తించి, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అధికారులు బాధ్యతను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా జిల్లాను 'సస్యశ్యామలం' చేయడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి దిశ సమావేశం ఏర్పాటు చేయనున్నామన్నారు. దాదాపు 108 కేంద్ర ప్రయోజిత పథకాలు అమలులో ఉన్నాయని, జిల్లా ప్రయోజనాల కోసం నిధుల విడుదలకు కేంద్ర స్థాయిలో బలంగా స్వరం వినిపిస్తున్నామన్నారు.ప్రధానమంత్రి గారిని నేరుగా కోరిన మీదట 'జలజీవన్ మిషన్' ద్వారా జిల్లాకు అవసరమైన నిధుల మంజూరు ప్రక్రియ వేగవంతమైందన్నారు.రాయలసీమ వెనుకబడిన జిల్లాల అభివృద్ధి ఫండ్ కింద గతంలో నిలిచిపోయిన నిధులను, పార్లమెంట్ లో ప్రశ్నించడం ద్వారా తిరిగి ప్రతి సంవత్సరం ?50 కోట్లు చొప్పున జిల్లా అభివృద్ధికి వచ్చేలా కృషి చేయడం జరిగిందన్నారు. నిధుల వినియోగం, పథకాల పురోగతిపై అధికారులు సరైన వివరాలు మరియు సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరిన్ని నిధులు తీసుకురావడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఐక్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. - ఎంపీ నిధులకు సంబంధించి 12.54 కోట్ల రూపాయలు 154 పనులకు మంజూరు కాగా, అందులో 6.31 కోట్ల రూపాయలకు సంబంధించి పనులను గుర్తించడం జరిగింది. ఎంపీ నిధుల కింద ఎక్కువ నిధులు జిల్లాకు తీసుకురావడం జరిగిందని, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేపట్టనున్నారు. జిజిహెచ్ లో విశ్రాంతి భవనంలో అవసరమైన సదుపాయాలు కల్పించి దానిని త్వరగా ప్రారంభించాలన్నారు. ప్రజలకు అవసరమైన అత్యవసర పనులను వేగంగా చేపట్టాలని, గ్రామీణులకి అవసరమైన నిధులు కేటాయిస్తామని, ఎక్కడైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనులను తొందరగా చేయించాలని, 136 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఖర్చు చేయగా, ఆన్లైన్ మాత్రం 7.68 కోట్లు ఖర్చు చేసినట్లు వస్తోందని, పూర్తయిన పనులకు బిల్లులు అప్లోడ్ పెండింగ్ ఉంచరాదన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించాలన్నారు. అనంతపురం నగరంలోని ట్రిప్లెన్ స్కూల్ ఘటనలో విద్యార్థి తల్లిదండ్రులను బెదిరిస్తున్నారని చెబుతున్నారని, ట్రిప్లెన్ పాఠశాల లైసెన్స్ ని రద్దు చేయించాలని, శ్రీ మెర్ కమిటీ నివేదిక వచ్చాక తగిన చర్యలు తీసుకోవాలని డిఈఓకి ఆదేశించారు. ఓచన్ని వారు బదులేల యూనిఫార్మ్ ఇవ్వడం జరిగిందని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్స్ లలో యూనిఫామ్ అందించేందుకు విద్యార్థుల గుర్తించాలన్నారు. మధ్యాహ్న భోజనంపై ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయిలో డీఈవో పర్యటించాలని, స్పెషల్ డ్రైవ్ చేయాలని, సోమవారం నుంచి శుక్రవారం వరకు పాఠశాలల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. ఆయా పాఠశాలల్లో అవసరమైతే ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటుకు ఎంపీ నిధులను కేటాయిస్తామన్నారు. పాఠశాలల్లో బాలికలకు సమాజంలో పరిస్థితి ఎలా ఉంది, భవిష్యత్తుపై భయాలు తొలగించేలా, వారిలో ధైర్యం నింపేలా మోటివేట్ చేయాలన్నారు. అర్హత కలిగిన వారికి పెన్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఎల్.నినో పరిస్థితులలో వర, మిరప సాగు చేయొద్దని రైతులకు తెలియజేశామని అధికారులు తెలపగా, వచ్చే జూన్ వరకు వర్షాలు వచ్చే పరిస్థితి లేదని, మొదట త్రాగునీటికి, ఆర్వాత పశుగ్రాసం సాగు కోసం నీటిని అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఎల్.నినో వేళ ఉద్యాన మొక్కలను సంరక్షించుకోవాలని, నీటి సమస్య వల్ల మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉందని, వాటికి నీరు ఇచ్చేలా చూడాలన్నారు. జాతీయ రహదారి కింద రుద్రంపేట జంక్షన్ లో వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఇబ్బంది పడడం జరుగుతుందని, అక్కడ రహదారిని విస్తరించాలన్నారు. కల్లూరు ఆర్ఓబిలో ఎప్పుడు నీరు నిల్వ ఉంటుందని, రైల్వే బ్రిడ్జి కిందకు నీరు వెళ్లకుండా డ్రైన్ చేయాలన్నారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఆయా శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. - ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్.నినో పరిస్థితుల్లో త్రాగునీటికి నిధులను కేటాయించాలని, కమ్యూనిటీ భవనాలకు కూడా ఎంపీ నిధులను కేటాయించాలన్నారు. జిల్లా పరిషత్ నుంచి త్రాగునీటికి నిధులు కేటాయిస్తున్నామని, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపాలిటీల నుంచి యూజర్ చార్జెస్ రాబట్టాలని, అవి వచ్చేలా చూడాలన్నారు. పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు భద్రత కరువైందని, బాలికలను ఇబ్బంది పెడుతున్న వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. పిల్లల ఆరోగ్యం, భద్రత, రక్షణ చాలా ముఖ్యమైనది, ట్రిప్లెన్ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కంబదూరు, నార్పల, తదితర ప్రాంతాల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అమలు చేయడం లేదని, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టించాలన్నారు. ప్రస్తుతం టీబీజీ వైన్స్లు ఎక్కువ అవుతున్నాయని, వాటిని అరికట్టాలన్నారు. కొన్ని పాఠశాలల్లో పైకప్పు పెచ్చులు ఊడుతున్నాయని, వాటికి మరమ్మతులు చేయించాలన్నారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేయడానికి సచివాలయానికి వెళ్తే అక్కడ సిస్టమ్ పనిచేయడం లేదని, వాటిని సరిచేయాలన్నారు. మహిళలకు బ్యాంకు లింకేజీ, రుణాల మంజూరులో సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా పరిషత్ కి 16వ ఫైనాన్స్ నిధులు రావడం లేదని, వచ్చేలా చూడాలన్నారు. ఎల్.నినో పరిస్థితులతో నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన రైతులకు సహాయం చేయాలన్నారు. ఎల్.నినో పరిస్థితిలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. - ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ దిశ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఆయా నియోజకవర్గాల్లో పూర్తయిన పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత నెలకొన్న ఎల్.నినో పరిస్థితుల నేపథ్యంలో ఉద్యాన పంటల మొక్కలను బతికించాలని ఇందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏపీఎంఐపి నుంచి నాన్ సబ్సిడీ కనెక్షన్ లక్ష్యం మేరకు చేపట్టాలన్నారు. మహాప్రస్థానం వాహనం కోసం డ్రైవర్ నియామకానికి అవసరమైన ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఆయా పాఠశాలల్లో అవసరమైన చోట అదనంగా గదులను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. అందరు 'హెప్పోటీలు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ఇందులో క్షేత్రస్థాయిలో సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. - ఈ సమావేశంలో సిపిఓ బాలాజీ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, డిఆర్డిఏ పిడి శైలజ, మైన్స్ డిడి ఆదినారాయణ, నాబార్డు ఏజిఎం అనూరాధ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసరావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, డిఎంహెచ్ఓ కట్ట వెంకటేశ్వర్లు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిఈఓ అయూబ్ హుస్సేన్, ఆర్అండ్‌బి వెంకటరమణనాయక్, రెడ్ క్రాస్ సంస్థ భానుజా, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, ఎస్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, డి.ఎస్.ఓ శోభారాణి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.మల్లీశ్వరి, కమిటీ మెంబర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కౌశలం ప్లేస్‌మెంట్ డ్రైవ్ నందు కాల్స్ అందుకున్న యువత ఇంటర్వ్యూ కి హాజరై సద్వినియోగం చేసుకోండి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 16



- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువతకు నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో "కౌశలం" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తోందని, యువత సద్వినియోగం చేసుకోవాలని, కాల్ అందిన వారు ఇంటర్వ్యూకి తప్పక హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. - ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ITI, డిప్లొమా, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతకు వివిధ ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నాయి. కౌశలం అసెస్మెంట్ పరీక్షను సంబంధిత స్వర్ణ గ్రామ / స్వర్ణ వార్డు నందు పూర్తి చేసి, ప్లేస్‌మెంట్ కాల్ అందుకున్న అభ్యర్థులు మాత్రమే ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు హాజరై ఇంటర్వ్యూలో పాల్గొనవలసి ఉంటుంది. ఇతర అభ్యర్థులు హాజరు కావాల్సిన అవసరం లేదు. ప్లేస్‌మెంట్ కాల్ అందుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, అనంతపురము వారు ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు. ఉద్యోగం : లాప్టాప్ అసెంబ్లీ ఊ ప్రొడక్షన్ అసోసియేట్ Dixon-Padget Electronics, Kanchipuram, Tamil Nadu జీతం: 2,18,000 -- 2,30,000 (సంవత్సరానికి)ప్లేస్‌మెంట్ డ్రైవ్ తేదీ: 18.09.2026 అర్హత కలిగిన యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. అర్హత కలిగిన యువతీ యువకులకు ఇప్పటికే సంబంధిత స్వర్ణ గ్రామ / స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా సమాచారం అందించటం జరిగిందని, అలాగే సదరు సమాచారం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు/ మునిసిపల్ కమీషనర్లు, మండల/ మునిసిపల్ స్వర్ణ గ్రామ/ స్వర్ణ వార్డు అధికారులకు అందజేశామని అందించటం జరిగిందని, అలాగే జిల్లా స్థాయిలో నిర్వహించే సదరు ప్లేస్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతం చేయటానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు / మునిసిపల్ కమీషనర్లు, మండల/ మునిసిపల్ స్వర్ణ గ్రామ/ స్వర్ణ వార్డు అధికారులు పూర్తి స్థాయిలో అర్హత పొందిన అభ్యర్థులను పాల్గొనేటట్లుగా చేసి ఉపాధి అవకాశాలు పొందుటకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్, అనంతపురము వారు కోరారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలి...

-జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :



బుక్కరాయసముద్రం మండలపరిధిలోనికేంద్రీయ విశ్వవిద్యాలయం అభివృద్ధి లో భాగంగా పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి వివిధ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పనితీరుపై సంబంధిత విశ్వవిద్యాలయ ప్రతినిధులతో ఆరా తీసి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూయూనివర్సిటీలో ఇదివరకే చేపట్టిన పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ముఖ్యంగా జంతులూరు నుండి కొర్రపాడువైపు ఉన్న యూనివర్సిటీ ప్రహరీ గోడ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. అలాగే యూనివర్సిటీలోని పాత బోరుమునిసిపోయింది నూతనంగా జంతులూరు లో ప్రజల సూతనంగా 3 నీటి బోర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాంపౌండ్ వాల్ , మట్టిరోడ్డు పనులుయునుంచి కు సంబంధించి ప్రతిపాద నలుసమర్పించాలనిఇంజనీరింగ్అధికారులను ఆదేశించారు .యూనివర్సిటీ భూమి వివరాలను సమర్పించాలని బుక్కరాయ సముద్రం తాసిల్దార్ కు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ కిషాడే, ప్రొ. హనుమాన్ కెనడి, బుక్కరాయసముద్రం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి, పంచాయతీరాజ్ ఎస్. ఈ. సుబ్బారాయుడు,ఆర్డబ్ల్యు ఎస్ .ఎస్. ఈ. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ బంగ్లాలో ఘనంగా వినాయక నిమజ్జనం

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్.16 :



శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన శ్రీ వినాయక చవితి వేడుకలు బుధవారం నిమజ్జనోత్సవంతో ఘనంగా ముగిశాయి. రెండు రోజులుగా కలెక్టర్ బంగ్లాలో ప్రత్యేక పూజలు అందుకున్న గణపతి విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ప్రత్యేక పూజలు, హారతి సమర్పించి యథావిధిగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విఘ్నేశ్వరుని ఆశీస్సులతో శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జిల్లాలో చేపడుతున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తవ్వాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సిబ్బంది ఇతర అధికారులు మరియు కలెక్టర్ కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారికి వీడ్కోలు పలికారు శ్రీ సత్యసాయి జిల్లాలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు 'స్వచ్ఛతా హి సేవా - 2026' కార్యక్రమాలు

## ఈనెల 17, 18వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ అనంతపురం జిల్లా పర్యటన..

-జిల్లా పర్యటనకు రానున్న శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, సభ్యులు దగ్గుపాటి ప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బోడే ప్రసాద్, సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, షాజహాన్ బాషా, సుందరపు విజయ్ కుమార్, ఇజాక్ బాషా..

-నగరంలో శుక్రవారం వినాయక నిమజ్జనం సందర్భంగా కమిటీ పర్యటనలో స్వల్ప మార్పులు..

-మైనారిటీ నాయకులు, ప్రజలు మార్పులను గమనించాలి..

-జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి..

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :

- ఈనెల 17, 18వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ అనంతపురం జిల్లాలో పర్యటించనుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, సభ్యులు దగ్గుపాటి ప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బోడే ప్రసాద్, సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, షాజహాన్ బాషా, సుందరపు విజయ్ కుమార్, ఇజాక్ బాషా జిల్లా పర్యటనకు రానున్నారని తెలిపారు. - అనంతపురం నగరంలో శుక్రవారం వినాయక నిమజ్జనం సందర్భంగా శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ గారి సూచనల మేరకు కమిటీ జిల్లా పర్యటనలో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయని, ఈ మార్పులను గమనించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. కమిటీ జిల్లా పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. - ఈనెల 17వ తేదీన గురువారం ఉదయం 10:00 గంటలకు అనంతపురంలోని శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మైనారిటీలకు రిజర్వేషన్ల అమలు నిమిత్తం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్‌తో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 01:00 గంటలకు గార్లదిన్నె ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శిస్తారు. మధ్యాహ్నం 03:00 గంటలకు అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మైనారిటీ నాయకులు, ప్రజలతో వారి వారి సమస్యల మీద అర్జీలను స్వీకరిస్తారు మరియు వాటి పరిష్కారం కోసం ఆయా శాఖల జిల్లా అధికారులతో మాట్లాడి సూచనలు జారీ చేస్తారు. అనంతరం అనంతపురంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో రాత్రి బస చేస్తారు. - ఈనెల 18వ తేదీన అనంతపురం జిల్లాలో మైనారిటీల ప్రయోజనం కోసం చేపట్టిన సేవలలో రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై చర్చించడానికి అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మరియు ఇతర జిల్లా అధికారులతో సమావేశం అవుతారు. తదనంతరం విజయవాడ బయలుదేరి వెళతారు.

# జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



## శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్,16 :**

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17, 2026 వరకు నెల రోజుల పాటు "స్వచ్ఛతా హి సేవా" ప్రచార కార్యక్రమాలను అత్యంత వైభవంగా, ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ సంవత్సరం "స్వచ్ఛత మే స్వభాగ్ - స్వచ్ఛ భారత్, వికసిత్ భారత్" అనే నినాదంతో ఈ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ తెలిపిన ముఖ్యాంశాలు మరియు ఐదు ప్రధాన స్తంభాలు (5 Pillars)... 1. పారిశుధ్య ప్రాంతాల అందంగా తీర్చిదిద్దడం ల్లాల్లోని సున్నితమైన పారిశుధ్య ప్రాంతాలు మరియు సవాలుతో కూడిన ప్రదేశాలను సమయానుకూలంగా గుర్తించి శుభ్రపరచడం, అందంగా తీర్చిదిద్దడం జరుగుతుంది.పభుత్వ కార్యాలయాలు, మార్కెట్లు, బస్సు స్టాండ్లు, పర్యాటక ప్రాంతాలు, నీటి వనరులు మరియు బహిరంగ మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుతారు. 2. స్వచ్ఛ పాఠశాల - యువత భాగస్వామ్యం: విద్య మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల్లో 4-వే చెత్త వర్గీకరణ,వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026 పై అవగాహన కల్పిస్తారు.విద్యార్థులకు చెత్త నిర్వహణ ప్లాంట్లకు ఎక్స్‌పోజర్ విజిట్స్, వ్యాస రచన పోటీలు, స్వచ్ఛతా సంవాద్ నిర్వహిస్తారు. ఉపయోగించిన పుస్తకాలు, బొమ్మలు, దుస్తులను దానం చేసే డ్రైవ్‌లు చేపడతారు. 3. సఫాయిమిత్ర సురక్ష మరియు సమ్మాన్ శిబిరం: పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సింగిల్ విండో ఆరోగ్య పరీక్షల శిబిరాలు నిర్వహిస్తారు,ూహీూ, ాూవీ=ఖు, జీజీవీ, ాావీ ాాూాచీఅఎస్త్రఱ, ాూఎబంప్త్రఎఖఅ దీప్తుుతీఫ్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారిశుధ్య కార్మికులకు అనుసంధానిస్తారు.పిపిఇ (PPE) కిట్లు, రక్షణ పరికరాల పంపిణీతో పాటు వారిని సత్కరిస్తారు. 4. జన్ భాగీదారి - ప్రజా భాగస్వామ్యం: ఇంటింటికీ వెళ్లి చెత్త వర్గీకరణ, హోమ్ కంపోస్టింగ్ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తారు.స్వచ్ఛతా ప్రతిజ్ఞలు, ఎస్.బి.యం స్పోర్ట్స్ లీగ్, అక్టోబర్ 2న ప్రత్యేక కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటు చేస్తారు. 5. స్వచ్ఛత సే సమృద్ధి:వ్యర్థాల నుండి సంపద సృష్టి, ప్లాస్టిక్ రీసైక్లింగ్ మేళాలు, రీ-యూజ్ మరియు రీ-సైకిల్ ( కేంద్రాలను ప్రోత్సహిస్తారు. ప్రధాన కార్యక్రమాల క్యాలెండర్... సెప్టెంబర్ 17: జాతీయ స్థాయిలో ప్రచార ప్రారంభం -- ప్రతి ఇంట్లో పరిశుభ్రత, సంకల్ప జ్యోతి వెలిగించడం. సెప్టెంబర్ 18: స్వచ్ఛ పాఠశాల - యువత ఆధ్వర్యంలో కార్యక్రమాలు. సెప్టెంబర్ 19-22: ప్రధాన పారిశుధ్య ప్రాంతాల (CTUs) శుభ్రత మరియు రూపకల్పన. సెప్టెంబర్ 21-22: బహిరంగ ప్రదేశాలు, మార్కెట్లు, బస్ స్టాండ్ల శుభ్రత. సెప్టెంబర్ 23-24: జన్ భాగీదారి ప్రచారాలు, హోమ్ కంపోస్టింగ్, క్రీడా పోటీలు. సెప్టెంబర్ 25-26: స్వచ్ఛమైన పండుగ జరుపుకోవడం, పండుగ తదుపరి పారిశుధ్య పనులు. సెప్టెంబర్ 27: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక ప్రాంతాల పరిశుభ్రత. సెప్టెంబర్ 28-29: స్వచ్ఛత సే సమృద్ధి (ప్లాస్టిక్ రీసైక్లింగ్ మేళాలు). సెప్టెంబర్ 30: సఫాయిమిత్ర సురక్షా మరియు ఉచిత ఆరోగ్య శిబిరాలు. అక్టోబర్ 1: "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" - ఉదయం 8:00 నుండి 9:00 గంటల వరకు బృహత్ శ్రమదానం. అక్టోబర్ 2: స్వచ్ఛ భారత్ దివస్, ప్రత్యేక కౌన్సిల్ సమావేశాలు, స్వచ్ఛతా ప్రతిజ్ఞ. అక్టోబర్ 3-5: నీటి వనరుల శుభ్రత (కాలువలు, చెరువులు, భావులు). అక్టోబర్ 6: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సంస్థల శుభ్రత. అక్టోబర్ 7: ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు. అక్టోబర్ 8: రైల్వే స్టేషన్లు, పరిసర ప్రాంతాలు, ట్రాక్ ల పరిశుభ్రత. అక్టోబర్ 9-10: చెత్త మూలాల్లోనే వర్గీకరణ (Source Segregation) మరియు గృహ కంపోస్టింగ. అక్టోబర్ 11-17: స్వచ్ఛ పర్వ్, హరిత్ పర్వ్ (జీరో వేస్ట్ నవరాత్రి వేడుకలు). అక్టోబర్ 17: 'స్వచ్ఛతా హి సేవా' ముగింపు ఉత్సవాలు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు (చీ+ూం), మెప్మా, డ్వాక్రా మహిళలు మరియు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ సత్యసాయి జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు.

## అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్. బుధవారం కలికిరిలోని సి.ఆర్.పి.ఎఫ్ క్యాంపును సందర్శించారు.



**అన్నమయ్య జిల్లా, కలికిరి, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

ఈ సందర్భంగా సి.ఆర్.పి.ఎఫ్ ఐజీ శ్రీ దినేష్ ప్రతాప్ ఉపాధ్యాయ్ ఐపీఎస్ తో ఎస్పీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.అనంతరం ఇరువురు ఉన్నతాధికారులు కలిసి క్యాంపు ప్రాంగణాన్ని అంతా కలియదిరిగి పరిశీలించారు.కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాల మధ్య ఉండాల్సిన పరస్పర సమన్వయం మరియు స్నేహపూర్వక వాతావరణానికి ఈ భేటీ ఒక చక్కని ఉదాహరణగా నిలిచింది. కార్యక్రమంలో కలికిరి ఇన్స్పెక్టర్ ఎస్ అనిల్ కుమార్, సిఆర్పిఎఫ్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పీలేరులోని అయ్యప్పనాయిని చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్. బుధవారం పరిశీలించారు.



**అన్నమయ్య జిల్లా - పీలేరు, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని డీఎస్పీ కృష్ణమోహన్, సీఐ వెంకటేశ్వర్లుకు పలు సూచనలు చేశారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులకు పూర్తిగా సహకరించాలని స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు.భక్తులందరూ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా, భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి, సంక్షేమమే మా అజెండా: మంత్రి సవితమ్మ









**-కక్ష సాధింపు రాజకీయాలు మా విధానం కాదు**
**- సూపర్ సిక్స్ హామీల్లో 90 శాతం అమలు చేశాం**
**- మున్సిపాలిటీలో 20 కోట్లతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు**
**- పెనుకొండ మున్సిపాలిటీలోని 17, 18వ వార్డుల్లో పర్యటించిన మంత్రి సవిత**

**పెనుకొండ, కదిలించే వార్త,సెప్టెంబర్, 16 :**

పెనుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర చేనేత మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి, పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి సవితమ్మ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 26 నెలల కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.పెనుకొండ మున్సిపాలిటీ లో 17, 18వ వార్డుల్లో మంత్రి సవితమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా 35 సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడంతో స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలో సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించడంతో స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రయాణికుల సౌకర్యార్థం అంబేద్కర్ సర్కిల్‌లో సొంత నిధులతో ఏర్పాటు చేసిన నూతన బస్ షెల్టర్‌ను మంత్రి పరిశీలించారు. బస్ షెల్టర్‌ను ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం జూనియర్ కళాశాల మైదానాన్ని మంత్రి పరిశీలించారు. కాలేజీ గ్రౌండ్‌లో ఉన్న సమస్యలు, అభివృద్ధి చేయాల్సిన అంశాలపై అధికారులతో చర్చించారు. విద్యార్థులు, యువతతో పాటు ప్రజలకు ఉపయోగపడేలా మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన 1,200 కుటుంబాలకు ఇంటి పొజిషన్ పత్రాలు అందించేందుకు చర్యలు చేపట్టామని, స్థలం ఉన్న అర్హులైన కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ఇప్పటికే ?20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ఆయా నిధులతో అభివృద్ధి పనులను చేపడతామని మంత్రి సవితమ్మ తెలిపారు. పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.'కేసులు పెట్టడం మా నైజం కాదు.. కక్ష సాధింపు రాజకీయాలు చేయడం మా విధానం కాదు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో వైసీపీ నాయకులు, అప్పటి మంత్రులు తమ సొంత కార్యకర్తలపైనా కేసులు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. మేము మాత్రం కక్ష సాధింపు రాజకీయాలకు దూరంగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తున్నాం" అని మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీల్లో 90 శాతం హామీలను అమలు చేశామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.మేము చేసిన అభివృద్ధి పనులను ప్రజల ముందుంచి, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను అడుగుతాం. ప్రజల కోసం చేసిన పనులే మా బలం. ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం అని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. నియోజకవర్గంలో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య.. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న వినాయక నిమజ్జనం!







**-మదనపల్లె, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచుతూ.. భద్రతకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నిమజ్జన సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, మరియు శబ్ద కాలుష్య నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల సూచనలు పాటిస్తూ నిర్ణయించిన మార్గాల్లోనే వెళ్లాలని, నిమజ్జనం పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో పోలీసుల పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## గ్రామాల్లో పోలీసుల "పల్లె నిద్ర" - ప్రజలకు భరోసా, నేరాలపై అవగాహన..





**మదనపల్లె, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

రాబోయే ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్,. ఆదేశాలతో, పోలీసులు రాత్రి వేళల్లో గ్రామాల్లోనే బస చేస్తూ 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామాల్లోని వినాయక మండపాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కమిటీ సభ్యులకు పలు భద్రతా సూచనలు జారీ చేశారు. మహిళా భద్రత, సైబర్ నేరాలు, ఇళ్లలో దొంగతనాల నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూనే, ప్రశాంతతకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# 3కోట్ల నిధులతో నిర్మించిన, 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని





**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 16 :**

రాప్తాడు నియోజకవర్గం ఐ మండలం, హార్మోని సిటీ సమీపంలో, 3కోట్ల నిధులతో నిర్మించిన, 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని, అధికారులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన రాప్తాడు శాసన సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710